TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 105 | ఎడిటర్ : ఎం. రమేష్ | శనివారం, మార్చి 16, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-



## ఎమ్మెల్సీ కవితకు..
# ఈడి షాక్

- బృందాలుగా వచ్చి కవిత ఇంట్లో సోదాలు
- స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన అధికారులు
- ఆమె ఫోన్లను సీజ్ చేసిన అధికార బృందం
- సోదాల సమయంలో ఇంట్లోనే ఉన్న కవిత, ఆమె భర్త
- ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- తాజా పరిణామాలతో కెసిఆర్‌తో సమావేశమైన బిఆర్‌ఎస్ నేతలు

5

- షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం
- నేటి మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన
- షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు

# నేడు మోగనున్న ఎన్నికల నగారా



న్యూఢిల్లీ, మార్చి15(పీపుల్స్ మోటివేషన్) :
సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్దంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది

2



# ఇడి విచారణకు సహకరించాలి

కవితకు కిషన్ రెడ్డి సూచన



హైదరాబాద్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్ట్ చేసింది. శుక్రవారం నాడు ఈడీ, ఐటీ అధికారులు సుదీర్ఘ సోదాల అనంతరం కవితకు అరెస్ట్ నోటీసులిచ్చిన ఈడీ.. అదుపులోనికి తీసుకుంది. అయితే ఈ విషయంపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఈడీ విచారణకు కవిత సహకరించాలని సూచించారు. ఇన్నాళ్లు విచారణకు సహకరించకుండా కవిత తప్పించుకుని తిరిగారని అన్నారు. సహకరించలేదు కాబట్టే.. ఈడీనే ఆమె ఇంటికి వెళ్లి అరెస్ట్ చేసిందని తెలిపారు. కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం బీజేపీకి లేదన్నారు. విచారణ సంస్థలు తమ పని తాము చేసుకుని పోతాయని కిషన్‌రెడ్డి అన్నారు. కవితపై కక్ష సాధింపులకు దిగాల్సిన అవసరం బీజేపీ కి లేదని మాజీ మంత్రి ఈటల రాజేందర్ అన్నారు. ఈడీ విచారణకు ఆమె సహకరించాలని కోరారు. ఈడీ అధికారులు వారి పని వారు చేసుకుని పోతారని చెప్పారు. దేశంలో విచారణలు మెదటసారి జరగటం లేదన్నారు. ఈడీ దగ్గరున్న ఆధారాలను బట్టి విచారణలు జరుపుతారని ఈటల రాజేందర్ అన్నారు.

# కోయంబత్తూరులో 18న మోడీ రోడ్‌షా

- అనుమతి నిరాకరించిన స్థానిక పోలీసులు

చెన్నై, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

కోయంబత్తూరులో జరగనున్న ప్రధాని మోదీ రోడ్‌షోకు తమిళనాడు ప్రభుత్వం అనుమతి నిరాకరించింది. భద్రతాపరమైన సమస్యలతో పాటుగా విద్యార్థులకు ఇంటర్ పరీక్షలు కారణాలను చూపుతూ పోలీసులు రోడ్ షోకు పర్మిషన్ ఇవ్వలేదు. ఈ నెల 18న కోయంబత్తూర్‌లో ప్రధాని మోదీ 4 కి.మీ పాటు రోడ్ షో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా కోయంబత్తూర్ ఎస్పీని అనుమతి కోరారు. సీఏఏ అమలుపై స్టే విధించాలని పిటీషన్లు సుప్రీం కోర్టులో మార్చి 19న విచారణ పోలీసుల నిర్ణయం పట్ల బీజేపీ నాయకులు మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. మోదీ రోడ్ షోకు అనుమతి ఇవ్వాలని ఫిటిషన్ లో కోరారు. దీంతో కోర్టు తీర్పుపైన ఉత్కంఠ నెలకొంది. కాగా కోయంబత్తూర్‌లో ఆర్ఎస్ పురంలో 1998లో వరుస పేలుళ్లు జరిగాయి. దీంతో అప్పటినుంచి ఈ ప్రాంతంపై పోలీసులు ప్రత్యేక దృష్టిపెట్టారు. ఇక్కడ రోడ్‌షోలు చేపట్టేందుకు ఏ రాజకీయ పార్టీలకు అనుమతులు ఇవ్వడంలేదు. ఇక తమిళనాడులో మొత్తం 39 లోక్‌సభ నియోజకవర్గాలున్నాయి. గత ఎన్నికల్లో డీఎంకే ఏకంగా 24 స్థానాల్లో గెలుపొందగా.. కాంగ్రెస్ 8, సీపీఐ 2, సీపీఎం 2 చోట్ల విజయం సాధించింది. ఎన్డీయే కూటమిలో అన్నాడీఎంకేకు ఒక సీటు దక్కింది.


## ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

### DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971


# 20నుంచి ధర్మపురి బ్రహ్మోత్సవాలు

- సిఎం రేవంత్‌ను ఆహ్వానించిన పూజారులు



హైదరాబాద్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

ధర్మపురి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు జరుగుతన్నాయి. ఏటా ఉత్సవాలను అత్యంత వైభవంగా చేపడతారు. ఈ నెల 20 నుంచి ఏప్రిల్ 1 వరకు జరిగే ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. ఇప్పటికే ఏర్పాట్లు చేశారు. ప్రధానంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత వస్తున్న ఉత్సవాలు కావడంతో స్థానిక నేతలు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ మేరకు సిఎంను ఆయన నివాసంలో కలిసి ఆహ్వానించిన ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. ఉత్సవాలకు రావాలని కోరారు.

# అమితాబ్‌కు అనారోగ్యం
## ఆస్పత్రిలో చేరిక

ముంబై, మార్చి15(పీపుల్స్ మోటివేషన్) :

ప్రముఖ బాలీవుడ్ నటుడు అమితాబ్ బచ్చన్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయనను కుటుంబ సభ్యులు ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో చేర్చారు. ఆ ఆసుపత్రి వైద్యులు అమితాబ్‌కి ఆంజియోఎ÷-లాస్టీ చేసినట్టు తెలుస్తోంది. అయితే ఈ సమాచారానికి సంబంధించి మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది. ఇదిలా ఉండగా.. సాధారణ వైద్య పరీక్షల్లో భాగంగానే ఆంజియోప్లాస్టీ జరిగిందని.. ప్రస్తుతం అమితాబ్ కోలుకుంటున్నారని పలు నివేదికలు పేర్కొన్నాయి. అయతే బిగ్‌బీ సోషల్‌మీడియాలో యాక్టివ్‌గానే ఉన్నారు. తాజాగా ఆయన 'ఎప్పటికీ కృతజ్ఞతతో' ఉంటా' అని రాసుకొచ్చారు. బహుశా తన అనారోగ్యానికి సంబంధించిన విషయాన్ని అభిమానులకు తెలియజేయడానికే అమితాబ్ ఇలా పోస్టు పెట్టి ఉంటారని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# ఎలక్ట్రోరల్ బాండ్స్ వివరాల సమర్పణలో తిరకాసు

- ఎస్‌బిఐ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం
- వెంటనే బాండ్స్ నెంబర్లతో పాటు వివరాలు అందించాలని ఆదేశం
- విచారణను సోమవారానికి వాయిదా వేసిన ధర్మాసనం

**న్యూఢిల్లీ, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

ఎలక్ట్రోరల్ బాండ్స్ కేసులో ఎస్‌బిఐ తీరుపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ కేసులో తమ ఆదేశాలు పాటించలేదంటూ ఎస్‌బిఐకి సుప్రీం రాజ్యాంగ ధర్మాసనం నోటీసులు జారీచేసింది. బాండ్స్ వివరాలు వెల్లడించిన ఎస్‌బిఐ.. ఆ బాండ్స్ నెంబర్లను అందజేయక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. బాండ్స్ నెంబర్లు లేకపోవడంతో ఎవరు ఎవరికిచ్చారన్న విషయం తెలియడం లేదని రాజ్యాంగ ధర్మాసనం ఫైర్ అయ్యింది. అన్ని వివరాలను వెల్లడించాలని గతంలో ఇచ్చిన తీర్పులో వెల్లడించినా.. ఎస్‌బిఐ పట్టించుకోకపోవడంతో సీజేఐ డివై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది సుప్రీం ధర్మాసనం. అప్పటిలోగా ఎస్‌బిఐ వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కాగా, సీల్డ్ కవర్‌లో గతంలో ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని రిజిస్ట్రీకి సుప్రీం ధర్మాసనం ఆదేశించింది. అంతేకాదు.. సీల్డ్ కవర్‌లో ఇచ్చిన వివరాలను కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ వెబ్ సైట్‌లో శనివారం సాయంత్రం 5గంటలకల్లా ఉంచాలని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘానికి అందించిన వివరాలు సరిగా లేవని అసహనం వ్యక్తం చేసింది. అన్ని వివరాలు చెప్పాలని గతంలో ఇచ్చిన తీర్పులో స్పష్టం చేసినా.. అందుకు విరుద్ధంగా వ్యవహరించా రన్నారు సీజేఐ చంద్రచూడ్. ఈ నెల 18లోగా అన్ని వివరాలు ఈసీకి ఇవ్వాలని ఎస్‌బిఐని ఆదేశించారు. మరోవైపు గతంలో సీల్డ్ కవర్ లో ఈసీ ఇచ్చిన వివరాలను స్కాన్ చేసి డిజిటలైజ్ చేయాలని సూచించింది సుప్రీంకోర్టు. సీల్డ్ కవర్ లో ఇచ్చిన వివరాలను కూడా కేంద్ర ఎన్నికల కమిషన్ తన వెబ్ సైట్ లో రేపు సాయంత్రం 5 గంటల వరకు ఉంచాలని ఆదేశించింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. ఈలోగా తమ ఆదేశాలను ఎందుకు అమలు చేయలేదో వివరణ ఇవ్వాలని ఎస్‌బిఐని ఆదేశించింది.

# కాళేశ్వరం కుంగుతుంటే రెండే పిల్లర్లు కూలాయంటావా

- కాంగ్రెస్ వస్తే కరువు వచ్చిందంటావా
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ మంత్రి పొన్నం
- జిల్లాలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

**కరీంనగర్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు తీరుపై మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఆయన వ్యాఖ్యలకు ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన కరీంనగర్ లో వివిధ కార్యక్రమాల్లో పాల్గొని మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ లో రెండే పిల్లర్లు కుంగాయాని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. మొన్నటిదాకా అధికారంలో ఉన్నది మీరే కదా.. కాంగ్రెస్ వస్తే..కరువు వస్తుందని అనడం దారుణం.. కేసీఆర్‌కు అవగాహన లేదు.. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటాం.. బుద్ధి జ్ఞానం ఉన్నోడు ఎవడూ..మా వల్ల కరువు వచ్చిందని అనడని మంత్రి పొన్నం ప్రభాకర్ వ్యాఖ్యానించారు. కాగా కాళేశ్వరం ప్రాజెక్టులో మూడు పిల్లర్ల కింద ఇసుక జారిపోతే బ్రహ్మాండం బద్దలైనట్లు ప్రచారం చేస్తున్నారని కేసీఆర్ అన్నారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్ కదనభేరీ సభలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. మొత్తం కాళేశ్వరం సర్వనాశనం అయినా కెసిఆర్‌లో చలనం రాదన్నారు. కెసిఆర్ తన తప్పులను కప్పిపుచ్చుకునే ప్రయత్నంలో ఉన్నారని అన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ ను స్ఫూర్తిగా తీసుకొని వ్యవసాయ రంగంలో మరింత ముందుకు పోవాలని రవాణా బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సాంకేతిక విప్లవాన్ని వ్యవసాయంలో సృష్టించాలని డిగ్రీ వ్యవసాయ విద్యార్థులకు సూచించారు. నిరుద్యోగం పెరిగి అందరూ వ్యవసాయం వైపు చూడాల్సి వస్తుందని, వ్యవసాయంలో ఆర్థికంగా మరింత ఎదగాలని, రైతే దేశానికి వెన్నెముక అని, మహిళలుగా క్షేత్ర స్థాయిలో మరింత రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. కరీంనగర్ మండలంలోని ముగ్ధంపూర్ గ్రామంలో 3 కోట్ల రూపాయలతో వెనకబడిన తరగతుల నిధులతో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల వ్యవసాయ బాలికల డిగ్రీ కళాశాల నిర్మాణానికి మంత్రి పొన్నం ప్రభాకర్, మానకొండురు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణలు శంఖుస్థాపన చేశారు. వ్యవసాయ డిగ్రీ కాలేజీ విద్యార్థినులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ముచ్చటించారు. కాలేజీని మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మంజూరు చేయించారని, రాజకీయాలకు అతీతంగా పనిచేస్తున్నామని, ఇక్కడ డంప్ యార్డు ఉండేదని, కాలేజీ నిర్మిస్తున్నామని, ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అభివృద్ధి నిరంతర ప్రక్రియ అని, ఇది అవసరమని, వ్యవసాయ కాలేజీలో వినూత్న పద్దతులు రావాలని పిలుపునిచ్చారు. కాలేజీ దారికి సహకరించాలని, ఆ తరువాతనే పని ప్రారంభించాలని, అగ్రికల్చర్ రైతు బిడ్డగా ఇక్కడికి కాలేజీ రావడం సంతోషంగా ఉందని, మార్క్‌ఫెడ్ చైర్మన్ గా చేసానని, వ్యవసాయం మీద అవగాహన ఉందని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. అగ్రికల్చర్ మహిళా కాలేజీలో చదివే విద్యార్థినులకు అభినందనలు తెలిపారు. నాలెడ్జ్ లేకుండా చదివితే లాభం లేదని, ఫీల్డ్ ఎక్స్ పీరియన్స్ ఉండాలని, వ్యవసాయం మీద అవగాహన ఉండాలని, తక్కువ నీళ్లతో పంటను పండించే పద్దతులుతో వినూత్న వ్యవసాయాన్ని సృష్టించాలని, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు, వ్యవసాయ విద్యార్థులు మారాలని పొన్నం సూచించారు. ఇక్కడ చదువుకొని రైతులకు ఎంతగానో ఉపయోగపడాలని, సెప్టెంబర్ లో వర్షాలు లేకపోవడంతోనే కరువు ఏర్పడిందని, దానికి ఎవరు బాధ్యులు కాదని, కొంత మంది కాంగ్రెస్ కరువు తెచ్చింది అనడం సబబం కాదని హితువు పలికారు, కాంగ్రెస్ పార్టీ వాళ్లు తెచ్చిన కరువు కాదన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాల కార్యదర్శి సైదులు, జడ్పిటిసి, ఎంపిటిసి ఇతర శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నేడు మోగనున్న ఎన్నికల నగారా

- షెడ్యూల్ విడుదల చేసేందుకు రంగం సిద్ధం
- నేటి మధ్యాహ్నం మీడియా సమావేశంలో ప్రకటన
- షెడ్యూల్ వివరాలను వెల్లడించనున్న ఎన్నికల కమిషనర్లు

**న్యూఢిల్లీ, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

సార్వత్రిక ఎన్నికల ప్రకటనకు రంగం సిద్ధం అయ్యింది. పార్లమెంటుతో పాటు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరిపేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగ ఆఉంది. ఈ మేరకు 16న శనివారం ఎన్నికల నగారా మోగనుంది. మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ఎన్నికల సంఘం మీడియా సమావేశం నిర్వహించి షెడ్యూల్‌ను ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ నేడు సోషల్ మీడియా వేదికగా అధికారికంగా వెల్లడించింది. లోక్‌సభతో పాటుగానే.. ఆంధ్రప్రదేశ్ సహా నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు కూడా పోలింగ్ తేదీలను ప్రకటించనున్నారు. ప్రస్తుత లోక్‌సభకు జూన్ 16వ తేదీతో గడువు ముగియనుంది. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం అసెంబ్లీలకు ఈ ఏడాది మేలోగా ఎన్నికలు జరగాల్సి ఉంది. ఇందుకోసం ఇటీవల దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పర్యటించిన ఈసీ.. స్థానిక రాజకీయ పార్టీలు, క్షేత్రస్థాయిలో అధికారులతో విస్తృత సమావేశాలు నిర్వహించింది. అనంతరం షెడ్యూల్‌ను సిద్ధం చేసింది.గత లోక్‌సభ ఎన్నికలకు 2019 మార్చి 10న షెడ్యూల్‌ను ప్రకటించారు. ఏప్రిల్ 11 నుంచి మే 19వ తేదీ వరకు ఏడు దశల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించారు. ఈసారి కూడా ఏప్రిల్-మే నెలల్లోనే ఎన్నికలు నిర్వహించేలా ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ ప్రకటించగానే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుంది. ఈ క్రమంలో దేశ వ్యాప్తంగా ఎన్నికల నగారా మోగించేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధమైంది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు సీఈసీ ప్రెస్ మీట్ నిర్వహించనుంది. ఈ మీడియా సమావేశంలో లోక్ సభ ఎన్నికలతో పాటు ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేయనుంది. ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తోంది. వీటితో పాటు జమ్మూ కశ్మీర్ లో కూడా అసెంబ్లీ ఎన్నికలకు ఈసీ షెడ్యూ సిద్ధం చేస్తుంది. ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో జరగనున్నాయని ప్రచారం జరుగుతుంది. గతంలో 2019 ఎన్నికలు ఏప్రిల్, మే నెలలో నిర్వహించారు అధికారులు. ఇప్పుడు కూడా మునపటి విధానాన్నే ఫాలో అవుతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.




# సమస్యలను గుర్తించి ముందుకు సాగాలి !

తెలంగాణలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అనేకంటే..రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అంటే బాగుంటుంది. యువకుడైన రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులతో కలసి చేస్తున్న పాలనాతీరు పట్ల ప్రజల్లో ఓ నమ్మకం..భరోసా పెరిగింది. బిఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు ఏవగింపు కలిగిలా...వారిని మరింత అసహ్యించుకునేలా చేస్తున్నాయి. చేసిన అప్పుల గురించి, అక్రమాల గురించి కాకుండా ఎదురు దాడితో చేస్తున్న విమర్శలు సామాన్యుల్లో బిఆర్ఎస్ వారిపట్ల మరింత అసహ్యం కలుగుతోంది. మేడిగడ్డపై కెసిఆర్ చేస్తున్న విమర్శలు చూస్తుంటే ఆయనలోని అసహనం బయటపడింది. మేడిగడ్డ కుంగిపోతే... బాధ్యతారహితంగా మాట్లాడారు. ఇంతకన్నా దారుణం ఉండదు. పదేళ్లు సిఎంగా చేసిన వ్యక్తి ఇలా మాట్లాడడం శోచనీయం. అసెంబ్లీకి రాకుండా టివిల్లో చర్చ చేస్తానని చెప్పడం ఆయన అసహనానికి పరాకాష్టగా చూడాలి. హరీష్‌రావు, కెటిఆర్, కవితలు కూడా చేస్తున్న విమర్శలు ప్రజల్లో ఇప్పుడు బాగా చర్చగా మారాయి. రచ్చబండ చర్చల్లో రేవంత్ తీసుకుంటున్న నిర్ణయాలు, అమలు చేస్తున్న హామీలపై బాగా చర్చ సాగుతోంది. ప్రధానంగా మహిళలకు ఉచిత బస్సు అన్నది గ్రామీణ ప్రాంతాల మహిళలకు వరంగా మారింది. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500కే సిలిండర్ కూడా మహిళలకు ఆర్థికంగా తోడ్పడే కార్యక్రమంగా చెప్పుకోవాలి. అందుకే బిఆర్ఎస్ నేతల తీరుపై తీవ్ర వ్యతిరేకత మొదలయ్యింది. గతంలో ఉన్న సానుభూతి కూడా పోగొట్టుకుంటున్నారు. మేమే తెలంగాణ తెచ్చామని ఇప్పటికీ చెప్పు కోవడం సిగ్గుచేటు. ప్రజలంతా కలిసి పోరాడితేనే తెలంగాణ వచ్చింది. కేవలం కెసిఆర్ పోరాడితే రాలేదని గుర్తించలేకపోతున్నారు. అధికారం పోవడంతో ఉండలేకపోతున్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం వందరోజుల పాలన పూర్తి చేసుకుంది. డిసెంబర్ 7 సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశాక ఆయన తో పాటు, మంత్రులు కూడా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారు. అదేపనిగా బిఆర్ఎస్‌ను వారు విమర్శలు చేయడం లేదు. కేవలం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు విమర్శలపై మాత్రమే ఖండిస్తున్నారు. అప్పులు ఎలా జరిగాయో ప్రజలకు వివరిస్తున్నారు. ఇక వందరోజుల పాలన అంతా సజావుగా సాగుతోంది. అయితే ఇప్పటి వరకు రేవంత్ రెడ్డి , ఆయన టీమ్ కేవలం వారు హామీ ఇచ్చిన పనులను మాత్రమే చేసి చూపారు. కానీ హామీ ఇవ్వని పనులు గ్రామాల్లో కోకొల్లలు. మంత్రులు ఎవరికి వారు వారి శాఖల్లో ఉన్న సమస్యలపై స్పందించాల్సి ఉంది. ప్రధానంగా పంచాయితీల్లో అంటే..గ్రామాల్లో ఇంటి వారసత్వం కొడుకులు లేదా కూతుళ్లకు బదిలీ అయ్యేది. తండ్రి చనిపోగానే ఓ తెల్ల కాగితం రాస్తే..బదిలీ చేశారు. ఈ పద్దతిని గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎత్తేసింది. గ్రామాల్లో ఇళ్లను కూడా తండ్రి మరణానంతరం బదిలీ చేసుకునేలా ఉన్న వెసలుబాటును పునరుద్దరించాలి. గ్రామ పంచాయతీ స్థాయిలో అటెండర్ దగ్గర నుంచి ఇవో వరకు లంచాలు మేయనిదే పనులు చేయడం లేదు. దీనిని సీరియస్‌గా తీసుకుని కఠిన ఆదేశాలు ఇవ్వాలి. గ్రామస్థాయిలోనే ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రోత్సహించాలి. అవసరమైతే చట్టం చేయాలి. ప్లాస్టిక్, చెత్తా చెదారం ఎక్కడపడితే అక్కడ మోరీల్లో, రోడ్లపై వేశాక..పారిశుద్ధ సిబ్బందితో ఎత్తివేయించడం కన్నా...వారు చెత్తా చెదారంతో పాటు ప్రధానంగా ప్లాస్టిక్ వ్యర్థాలు బయట వేయకుండా కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క దీనిని తక్షణ కర్తవ్యంగా స్వీకరించాలి. ఇకపోతే గతంలో వైఎస్ అధికారంలో ఉన్నా తరవాత కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్య, పదేళ్ల కెసిఆర్ పాలనలో దేవాదాయ భూములు అన్యాకాంతం అయ్యాయి. కౌలుకు తీసుకున్న దేవాలయ భూములకు కౌలు చెల్లించడం లేదు. కొన్నిచోట్ల కౌలుదారులు ఎమ్మార్వోల ను మేనేజ్ చేసి తమ పేరున పట్టాలుగా రాయించుకున్నారు. ధరణిలో ఎక్కించుకున్నారు. ఇలాంటి భూములను స్వాధీనం చేసుకుంటే ధూపదీప నైవేద్యాలకు డబ్బులు విదల్చాల్సిన అవసరం రాదు. ఇకపోతే కోతుల భయంతో ప్రజలు గ్రామాల్లో పంటలు వేయాలంటే భయపడుతున్నారు. ఇళ్లల్లో పాదులు కూడా పెట్టుకోవడం లేదు. ఇంటిముందున్న చెట్లను నరికేస్తున్నారు. ఇళ్లకు గేట్లు వేసుకుని కూర్చిఉంటున్నారు. ఇది ఓ ప్రధాన సమస్యగా మారింది. కుక్కల బెడదీ తీవ్రంగా ఉంది. దీంతో పర్యావరణం దెబ్బతింటోంది. కోతుల బెడదను తొలగించేందుకు లేదా తరలించేందుకు మార్గాలను అటవీశాఖ ఆలోచన చేయాలి. ఇది యువతకు ఉపాధిగా కూడా మార్చవచ్చు. దీనిపై మంత్రి కొండా సురేఖ ఆలోచన చేయాలి. గ్రామాల్లో చెరువుల పూడికతీతలు ఎక్కడా జరగలేదు. మిషన్ కాకతీయ పేరుతో నిధులు మింగారు. అలాంటి చెరువులను గుర్తించి ప్రజల భాగస్వామ్యంతో పునరుద్దరించాలి. చెరువుల ఆక్రమణలను తొలగించాలి. గ్రామాల్లో పారిశుద్ధ్యం కూడా ముఖ్యంగా గమనించాలి. గ్రామీణ రోడ్లను అభివృద్ధి చేయాలి. నగరం నుంచి వెలపలకు వెళ్లే ప్రధాన రహదారులతో పాటు , సర్వీస్ రోడ్లను అభివృద్ధి చేయాలి. ఇవన్నీ కొన్ని సమస్యలు మాత్రమే. ఎందుకంటే సమస్యలను గుర్తించి పరిష్కరిస్తే ప్రజల్లో మరింత విశ్వాసం పెరుగుతుంది. తొలి రోజే ప్రగతి భవన్ వద్ద ఉన్న గేట్లను తొలగించి,. అక్కడ ప్రజల వినతులు స్వీకరించేందుకు ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల్లో విశ్వాసం కలిగింది. ప్రజలు ఎక్కువగా తమ వ్యక్తిగత సమస్యలే ప్రస్తావిస్తారు. గ్రామాల వారీగా సమస్యలను గుర్తించే పనిని పార్టీపరంగా చేయాలి. జిల్లాల్లో సమస్యలు పరిష్కారం కాని వాళ్లు ఇక్కడకు వచ్చి వినతులు ఇవ్వాలని ప్రభుత్వం చెప్పింది. కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ప్రధాన కారణంగా ఆ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలు అమలవుతున్నాయి. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను వంద రోజుల్లో అమలుపైనే రేవంత్ సర్కారు దృష్టి పెట్టింది. అలాగే గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను పరిశీలించి, పరిష్కరిస్తే మంచిది. ముందుగా మంచినీటి సమస్యలతో పాటు, సాగునీటి సమస్యలు కూడా పరిష్కరించాలి. అవినీతికి ఆస్కారం లేని పాలనపై దృష్టి సారించాలి. ప్రజల్లో అప్పుడే మరింత విశ్వాసం కలుగుతుంది.

# జీవితం అంటేనే గెలుపోటములు ! (ఆధ్యాత్మిక చింతన)

**తిరుమల, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

మనం చిన్నప్పుడు ఎన్నో ఆటలు ఆడి ఉంటాం. ప్రతి ఆటకూ ఒక పందెం ఉంటుంది. ప్రత్యర్థులుంటారు. గమ్యం ఉంటుంది. గెలుపూ ఉంటుంది. లోకంలో ఒక విచిత్రమైన, అద్భుతమైన క్రీడ ఉంది. అదే జీవితం. అందులో మనం ఆట నడిపేందుకు ఎన్నుకున్న విధానం ఉంటుంది. కోరుకున్న 'ప్రాధాన్యం' ఉంటుంది. అప్పుడదే, ఆ విధానమే జీవితం అవుతుంది. అదే... మముక్షత్వం. అదే జీవితం. మరొకటి లేని నిశ్చిత విధానం అదే... మన క్రీడ. మనం ముచ్చటగా ఆడుకునే, ఆడుకోవలసిన ఆట. దానిలో ప్రత్యర్థులం మనమే. మనమీద మనమే గెలవాలి. ఎవరితోనూ పోటీ ఉండదు. ఎవరి ప్రోద్బలమూ ఎవరో దిగలాగడమూ ఉండవు. మన ఆట మనదే. మన నియమ నిబంధనలు మనవే. మనం విధించుకున్న, మనం నియంత్రించుకున్న జీవన సరళి, శైలి మనదే. ఎంత విచిత్రం! ఇంత వింతైన అపురూపమైన ఆట మరొకటేదీ ఉండదు. ఈ జీవితకాల క్రీడను మనం జీవిస్తూనే ఆడుకోవచ్చు. ఆటనే జీవించవచ్చు. దాని కోసం ప్రత్యేక సమయాన్ని కేటాయించవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఆటలోనే జీవితం. జీవితమే ఆట. ఎవరి అనుమతీ తీసుకోవలసిన పని లేదు. ఏ క్రీడా సామగ్రినీ సమకూర్చుకోవలసిన శ్రమ లేదు. ప్రథమంలో గురువు, ఆసనం, శాస్త్ర పరిజ్ఞానం... ఆ తరవాత, ఆ తరవాత్తరవాత వివేకం, వైరాగ్యం, కౌపీనం, మౌనం, ఆంతర్య జీవనం, అనంతాన్వేషణ... క్రమేణా అద్భుతమైన సాధనైశ్వర్యం!!

# 17 సీట్లలో విజయం సాధించడమే లక్ష్యం

- సికింద్రాబాద్‌లో పర్యటించిన కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

తెలంగాణలో 17 సీట్లలో విజయం సాధించడమే లక్ష్యంగా బీజేపీ ముందుకు వెళ్తోందని కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. మరోసారి ప్రజలు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరచాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రెడ్డి కోరారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలోని పలు డివిజన్లలో అభివృద్ధి కార్యక్రమాలకు కిషన్ రెడ్డి శ్రీకారం చుట్టారు. అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఈసారి బీజేపీ తెలంగాణలో మెజార్టీ సీట్లు సాధించబోతోంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్‌లో మజ్లిస్?పార్టీని, అసదుద్దీన్ ఒవైసీని ఓడించి బీజేపీ జెండా ఎగురవేస్తాం. పార్లమెంటు ఎన్నికలకు బీజేపీ యంత్రాంగం సిద్ధంగా ఉంది. వచ్చే ఎన్నికలు ధర్మ యుద్ధం లాంటివి. ప్రజలు ఆలోచించి ఓట్లు వేయాలి. దేశం కోసం, ధర్మకోసం, ప్రజల సంక్షేమం కోసం గత 10 ఏళ్లుగా ప్రధాని మోదీ నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేస్తున్నాం. వచ్చే 5 సంవత్సరాలు మరింత అంకితభావం, సేవాభావంతో పని చేస్తాం. దేశ ప్రజలు కూడా మోదీని మరోసారి ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారు. ÷-వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 సీట్లు గెలవాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాం. దేశంలోని అన్ని సామాజికవర్గాల ప్రజలు మోదీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. మోదీకి ప్రత్యామ్నాయంగా దేశంలో ఏ పార్టీ కూడా సమర్థత కలిగిన వ్యక్తిని ప్రజల ముందు చూపించే పరిస్థితి లేదు. మోదీ నాయకత్వంలో ప్రజలకు మరో 5 సంవత్సరాలు సంక్షేమం అందించడంతో పాటు అభివృద్ధి కొనసాగిస్తాం. వచ్చే పార్లమెంటు ఎన్నికల తర్వాత 4 సెక్టార్ల ద్వారా దేశంలో పని చేయబోతున్నాం. మహిళలు, యువకులు, రైతులు, పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తాం. బీజేపీ అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని' ఈ సందర్భంగా కిషన్ రెడ్డి కోరారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation
శనివారం । మార్చి । 16 । 2024


# మైనింగ్‌లపై ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యలపై పెట్టండి-కోట్ల నివేదిత రెడ్డి





**డోన్, మార్చి 15 (పీపుల్స్ మోటివేషన్) :**

నంద్యాల జిల్లా డోన్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో తన తండ్రి కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న కోట్ల నివేదిత రెడ్డి ప్రజల యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం నివేత రెడ్డి మీడియా ద్వారా మాట్లాడుతూ తన తండ్రి కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి ఓటు వేసి డోన్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డోన్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రోడ్లను వేసి అభివృద్ధి అని చెప్పుకుంటున్నాడని వీధుల్లోకొచ్చి ప్రజల యొక్క సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తే బాగుంటుందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే డోన్ నియోజకవర్గంలోనీ వీధుల్లో ఉన్న సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తామనీ నియోజకవర్గం లో ఉన్న యువత చదువుకొని ఉద్యోగాల వైపు చూడకుండా మద్యానికి గంజాయికి బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని మేము అధికారంలోకి వస్తే యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపుతామని 2024 ఎన్నికల్లో కోట్ల సూర్యప్రకాష్ రెడ్డికి డోన్ నియోజకవర్గ ప్రజలు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అలాగే రాష్ట్రంలో కూడా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మర్రి రమణ, ఓంప్రకాష్, ఎరుకలచెరువు శివ, భాస్కర్ నాయుడు, హర్షద్, డిష్ రఫీ,బిజెపి వడ్డే మహారాజ్,ఆర్మీ రామయ్య, జనసేన నాయకులు ఆలమోహన్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఫనిరాజ్,శ్యామ్, ఈశ్వర్ నాయుడు ఇతర తెలుగుదేశం పార్టీ నాయకులు బిజెపి నాయకులు జనసైనికులు పాల్గొన్నారు.

## పరీక్షలంటే భయపడకండి : హెచ్.ఎం. భ్రమరాంభ




**పత్తికొండ, మార్చి 15 (పీపుల్స్ మోటివేషన్):**

పత్తికొండ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో నేడు 10 తరగతి విద్యార్థినిలకు స్కూల్ హెచ్.యం. భ్రమరాంబ హాల్ టిక్కెట్ లను పంపిణీ చేశారు.హల్ టికెట్స్ తో పాటు 10 తరగతి విద్యార్థినిల అందరికీ పెన్నులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె ఈనెల18 వ తేదీ నుంచి ప్రారంభం కానున్న 10 తరగతి పరీక్షలు గురించి మరియు హజరుకాబోయేవారిని గురించి మాట్లాడుతూ పరీక్షలు అంటే భయ పడరాదు.పరీక్షలంటే ఒక పండగవాతావరణం ప్రతి విద్యార్థి మనసులో అనుకొని ఆనందంగా పరీక్షకు హాజరై విజయం సాధించాలి అన్నారు.ఇష్టం తో చదివితే ప్రతి విషయం బాగా గుర్తు ఉంటుంది అన్నారు. కష్ట పడటమే కాదు,చదువు పైన ఇష్టం కూడా ఉండాలన్నారు.ఇష్టపడి చదివి ,పరీక్షలు బాగా రాసి ,అందరూ ఉతీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.ప్రతి ప్రతీక్షకు సంతోషం తో హాజరై విజయం సాధించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాద్యాయులు మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఏపీ లోకాయుక్తకు.. ప్రత్యేక వెబ్‌సైట్

**కర్నూలు, మార్చి 15 (పీపుల్స్ మోటివేషన్):-**

ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల లోకాయుక్తకు ఒకే వెబ్ సైట్ ఉండగా.. ఏపీకి ప్రత్యేక వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు లోకాయుక్త జస్టిస్ లక్ష్మణరెడ్డి వెల్లడించారు. ఏపీ లోకాయుక్త వెబ్సైట్ lokayukta.ap.gov.inను ఆయన ప్రారంభించారు. లోకాయుక్త సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లోకాయుక్త జస్టిస్ లక్ష్మణరెడ్డి సూచించారు. లోకాయుక్త కు సంబంధించి నియమ నిబంధనలు, ఇతర వివరాలు వెబ్ సైటులో ఉంటాయన్నారు.

## అహలె సున్ని జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు





**పత్తికొండ, మార్చి 15 (పీపుల్స్ మోటివేషన్):**

పత్తికొండ పాతపేటలోని అహలె సున్ని జామియా మసీదులో రంజాన్ మాసం ను పురస్కరించుకొని శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రంజాన్ మాసం యొక్క విశిష్టతను, ప్రత్యేకతను, పవిత్రతను మత గురువులు మహమ్మద్ షహజాద్ ప్రసంగించారు. మనిషిలోని చెడు భావాల్ని, అధర్మాన్ని, ద్వేషాన్ని రూపుమాపుతూ మానవాళికి హితాన్ని బోధించే గొప్ప మాసం రంజాన్ అని అన్నారు. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే జీవితమని ఈ మాసం గొప్ప సందేశాన్ని ఇస్తుందన్నారు. ప్రతి మనిషి తాను సంపాదించిన దానిలో కొంత భాగం పేదలకు ఖర్చు చేయాలని కూడా ఈ మాసం ఉద్బోధిస్తుంది. రంజాన్ మాసంలోనే ముస్లింల దివ్య గ్రంథం ఖురాన్ అవతరించిందని అన్నారు. ప్రార్థనల అనంతరం దువా చేశారు. కార్యక్రమంలో మత గురువులు హాఫీజ్ ఫరూక్ నిజామి, మౌజన్ హుస్సేన్ జామియా మసీద్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్య కేంద్రం (పీహెచ్సీ)కి భూమిపూజ



**దేవనకొండ, మార్చి 15 (పీపుల్స్ మోటివేషన్):**

దేవనకొండ మండలం తెర్నేకల్ గ్రామంలో నాడు-నేడు పథకం కింద మంజూరైన ప్రాథమిక వైద్య కేంద్రం (పీహెచ్సీ)కి భూమిపూజ చేశారు. పీహెచ్సీకి రూ.2 కోట్లు మం జూరు కాగా రూ.1.5 కోట్ల టెండర్ వర్కు అనుమతి లభించింది. కుల మతాలకు అతీతంగా క్రైస్తవ, ముస్లిం, హిందూ సంప్రదాయాలతో భూమిపూజ చేయించారు. జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్, ఆలూరు అబ్జర్వర్ తెర్నెకల్ సురేంద్రరెడ్డి, గ్రామ సర్పంచ్ మొగ తాల్ అరుణ్ కుమార్. తెర్నకల్ సురేందరెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగనన్న గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆస్పత్రిని నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విద్య, వైద్యంకు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నారు. అని వివరించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అతాఉల్లా, నాయకులు లుముంబా, సులోచనమ్మ, బెల్ ఈరన్న, నామాల శ్రీను, రాఘ వేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి మృతిపై.. వైసీపీ అసత్య ప్రచారం



**దేవనకొండ, మార్చి 15 (పీపుల్స్ మోటివేషన్) :**

తెనాలికి చెందిన గీతాంజలి మృతిపై వైసీపీ అసత్య ప్రచారం చేయడం దుర్మార్గమని ఐ టీడీపీ మండల కార్యదర్శి రామాంజనేయులు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ... ఐటిడిపి ట్రోల్ చేయటం వల్లే గీతాంజలి మృతి చెందిదంటూ వైసీపీ అసత్య ప్రచారం చేస్తోందన్నారు. ఈ అసత్యప్రచారాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రైలు ప్రమాదం వల్లే గీతాంజలి చనిపోయిందని ఎప్ఐఆర్ నమోదుచేసిన పోలీసులు.. మళ్లీ ఆత్మహత్యగా ఎందుకు ఫేక్ ఎఫ్ఐఆర్ నమోదు చేశారని ప్రశ్నించారు. గీతాంజలి ఈనెల 7వ తేదీన రైలు ప్రమాదంలో గాయపడితే. గీతాంజలి నిజంగా ఆత్మహత్య చేసుకుంటే 4 రోజులుగా కేసు ఎందుకు నమోదు చేయలేదని నిలదీశారు. వైసీపీ నాయకులు వైఎస్ షర్మిల రెడ్డి పైన వైఎస్ సునీత రెడ్డి పైన వైసిపి సోషల్ మీడియా సీఎం సొంత చెల్లిపై మహిళలు అని చూడుకుండ వాళ్ల క్యారెక్టర్ పై నీచంగా పోస్టులు పెట్టుతుంటే స్పందించని ముఖ్యమంత్రి శవ రాజకీయాలు చేస్తున్న వైసీపీకి బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు పేర్కొన్నారు.

## టెన్త్ క్లాస్ ఎగ్జామ్ పై అవగాహన కల్పించిన కే పి ఆర్ మైత్రి చార్ ట్రబుల్ ట్రస్ట్



**దేవనకొండ, మార్చి 15 (పీపుల్స్ మోటివేషన్) :**

కప్పట్రాళ్ల గ్రామంలోని జిల్లా పరిషత్తు హై స్కూల్ లో కేపిఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్ట్ వారు సమావేశం ఏర్పాటు చేసి పదవ తరగతి విద్యార్థులకు రాబోయే పబ్లిక్ ఎగ్జామ్స్ గురించి అవగాహన కల్పించారు. కేపిఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధి ఎస్ రామ్మోహన్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు విద్యార్థుల వల్ల ఏర్పడుతుంది అని అన్నారు. అనంతరం పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్, జామెంట్రీ బాక్స్, అందజేయడమైనది, ఎం ఈఓ-1 తిమ్మారెడ్డి, ఎంఈఓ-2 విజయనిర్మల దేవి, స్కూల్ ప్రధానో పాధ్యా యురాలు వి ప్రశాంతి, ఉపాధ్యాయులు గోకారి, డాక్టర్ లక్ష్మణ్ స్వామి మరియు సహ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రపతిని కలిసిన సందేశ్‌ఖాలీ బాధితులు

**న్యూఢిల్లీ, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

సందేశ్‌ఖాలీ బాధితులు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిశారు. శుక్రవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో బాధితులు కలిసి తమ ఆవేదనను రాష్ట్రపతికి వివరించారు. ఈ సందర్భంగా తమకు న్యాయం చేయాలని బాధితులు విజ్ఞప్తి చేశారు. సందేశ్‌ఖాలీలోని షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల సమాజాన్ని కాపాడేందుకు రాష్ట్రపతి జోక్యం చేసుకోవాలని బాధితులు కోరారు. ఎస్సీ, ఎస్టీ సపోర్ట్ అండ్ రీసెర్చ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ పార్థ బిస్వాస్‌తో కలిసి సందేశ్‌ఖాలీ బాధితులైన మహిళలు రాష్ట్రపతిని కలిశారు. బాధితులు ముర్ముకు మెమోరాండం సమర్పించినట్లు పార్థ బిస్వాస్ తెలిపారు. రాష్ట్రపతి చాలా సానుభూతితో బాధితుల ఆవేదనను తెలుసుకున్నారని పార్థ బిస్వాస్ పేర్కొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జ్యోతిష వాస్తు బ్రహ్మ శ్రవణ్ కుమార్‌కు సత్కారం

నెక్కొండ, పీపుల్స్ మోటివేషన్ (పీపుల్స్ మోటివేషన్):

జిల్లా కన్స్యూమర్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, వినియోగదారుల సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్ కుమార్ ఎన్ఎస్ లైవ్ ఆస్ట్రో, ఆర్యన్ ఆస్ట్రాలజికల్ రీసర్చ్ సెంటర్ నుండి జ్యోతిష వాస్తు బ్రహ్మ పేరిట సత్కారం అందుకున్న సందర్భంగా శుక్రవారం వరంగల్ లో సత్కరించారు. అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో సమావేశం నిర్వహించిన అనంతరం హనుమకొండ వరంగల్ డిసిఐసి అధ్యక్షులు ప్రొఫెసర్ డాక్టర్ రథన్ సింగ్ ఠాకూర్, గిరగాని సుదర్శన్ గౌడ్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, బండ కాళిదాస్, చేరాల సర్వేశం, నాగేల్లి సారంగం ,మైస వసంత తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. మూడు దశాబ్దాలుగా వినియోగదారుల ఉద్యమ ప్రతినిధిగా , వివిధ దశలలో విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా సామాజిక , ఆధ్యాత్మిక రంగాలలో శ్రమిస్తున్న శ్రవణ్ కుమార్ కు ఈ సత్కారం లభించడం అభినందనీయమన్నారు. శ్రవణ్ కుమార్ జ్యోతిష వాస్తు రంగాలలో మరింత రాణించాలని ఆకాంక్షించారు.




## నీతికి నిజాయితీకి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం కాన్షీరామ్



- ఘనంగా 90వ జయంతి వేడుకలు

కర్నూలు, మార్చి 15 (పీపుల్స్ మోటివేషన్) :

నీతికి నిజాయితీకి ఆత్మగౌరవానికి నిలువెత్తు నిదర్శనం కాన్షీరామ్ మహిళా ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు నంది విజయలక్ష్మి అన్నారు. కర్నూలులోని స్థానిక బి క్యాంపు నందలి యస్సీ యస్టీ బిసి మైనార్టీ మహిళా ఐక్య వేదిక కార్యాలయంలో ఈ రోజు మాన్యశ్రీ కాన్షీరామ్ 90 వ జయంతి కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షురాలు పాలెం రాధ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. మహిళా ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షురాలు పట్నం రాజేశ్వరి మరియు బిసి నాయకులు శేషఫణి మరియు అంబేద్కర్ యువజన సంఘం నాయకులు శేషులు కలిసి మాన్యశ్రీ కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నంది విజయలక్ష్మి మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం అని ఆ దిశగా బహుజనులు అందరూ ఏకమవ్వడం ప్రధాన కర్తవ్యమని కాన్షీరామ్ సూచించారని ఆమె అన్నారు. మాన్యశ్రీ కాన్షీరామ్ మహిళల పక్షపాతి అని, దళిత మహిళను ముఖ్యమంత్రిని చేసిన ఘనత కాన్షీరామ్ కే దక్కిందని ఆమె తెలిపారు. కాన్షీరామ్ నీతికి నిజాయితీకి ఆత్మ గౌరవానికి నిలువెత్తు నిదర్శనమే కాక అంబేద్కర్ ఆశయాలకు వారసులు అని ఈ సందర్భంగా ఆమె అన్నారు. కాన్షీరామ్ తన జీవిత కాలం అంబేద్కర్ ఆశయ సాధనకు, సామాజిక మార్పుకోసం నిరంతరం శ్రమించి, సామాజిక ఉద్యమకారులు అయిన జ్యోతిబాపూలే అంబేడ్కర్, పెరియార్, సాహు మహారాజ్, నారాయణగురు ల జీవితాలను అధ్యయనం చేసి వారి ఆలోచనా విధానాన్ని కొనసాగించిన మహోన్నత వ్యక్తి మాన్యశ్రీ కాన్షీరామ్ అని ఆమె తెలిపారు.

## ఏటా వెంకటేశ్వర బ్రహ్మోత్సవాలు

- భారీగా తరలిరానున్న ప్రజలు

మహబూబాబాద్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రం సమీపంలో గల ఇంద్రకీలాద్రి పర్వతంపై కొలువుదీరిన వేంకటేశ్వరస్వామి సమేత పద్మావతి, అలివేలు మంగమ్మల బ్రహ్మోత్సవాలు ఈ నెల ప్రారంభం కానున్నాయి. ఈ వేడుకల కోసం ఆలయాన్ని ముస్తాబు చేశారు. దీంతో ఆలయ పరిసర ప్రాంతం బ్రహ్మోత్సవాల శోభ సంతరించుకుంది. వేంకటేశ్వరుడిని భక్తులు కోరిన కోర్కెలు కొంగు బంగారం అవుతుండడంతో రోజు రోజుకు భక్తుల తాకిడి పెరుగుతూ మినీ తిరుపతిగా వర్ధిల్లుతున్నది. జిల్లాలోని తొర్రూరు, నెల్లికుదురు, మహబూబాబాద్, కురవి, మరిపెడ, డోర్నకల్ మండల ప్రజలతో పాటు ఖమ్మం, నల్గొండ జిల్లాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశాలు ఉన్నాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయంలో సిబ్బంది అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని విద్యుత్ దీపాలతో అలంకరించారు..పురాణగాథ ప్రకారం ఒక రోజు సంధ్యా సమయంలో కొంతమంది పశువుల కాపరులు చూస్తుండగా సుమారు ఎనిమిదేళ్ల వయస్సు గల బాలుడు దిగంబరంగా ఇంద్రకీలాద్రి పర్వతంపైకి పరుగెడుతున్నట్లుగా వెళ్లి అదృశ్యమయ్యాడు. అంతలోనే కారుచీకట్లు కమ్ముకోవడంతో పశువుల కాపరులు గ్రామానికి వెళ్లి గ్రామస్థులకు జరిగిన విషయాన్ని చెప్పారు. అదేరోజు రాత్రి గ్రామంలో ఓ విచిత్రం జరిగింది. చిన్నపిల్లలు ఎవరూ పాల కోసం తపించి పాలు తాగకపోవడం, చెట్లు ఊగకుండా ప్రకృతి అంతా స్తంభించడం, నిద్రలో ఉన్నవారు కలవరపాటు, భయాందోళన చెందడం, ప్రజలంతా తావులేక భూమిని పట్టుకున్నట్లు, వెయ్యి ఏనుగులు ఒకేసారి గ్రామంపై పడినట్లు, ఇంద్రకీలాద్రి పర్వతంపై నుంచి దిగంబర బాలుడు పరుగెత్తిన మార్గం గుండా రబ్బరు బంతుల మాదిరిగా సుమారు మూడు కిలోమీటర్ల వరకు విస్తరించినట్లుగా ఒక గాథ ప్రచారంలో ఉంది. అయితే నాడు వెలువడిన శబ్దాలకు చుట్టుపక్కల ప్రజలు వేలాదిగా అక్కడికి తరలివచ్చి తర్జనభర్జన పడుతున్న సమయంలో శ్రీ వేంకటేశ్వరస్వామి తన మహిమతో అక్కడే ఉన్న ఒక బాలికపై పూనకం వచ్చి తాను సర్పాకారంలో స్వయంశక్తి స్వరూపుడిగా తరింపచేయడానికి అవతరించానని భక్తులకు తన ఆంతర్యాన్ని తెలియజేసినట్లు పురాణ గాథలు చెబుతున్నాయి.

## సిఎఎ అమలను నిలిపివేయండి

న్యూఢిల్లీ, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

కేంద్ర ప్రభుత్వం అమలులోకి తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టంపై స్టే విధించాలంటూ సుప్రీం కోర్టులో పలు పిటిషన్లు దాఖలైయ్యాయి. వాటిని విచారణ జరిపేందుకు సుప్రీంకోర్టు అంగీకరించింది. మార్చి 19న పిటీషన్లపై విచారణ జరపనున్నట్లు శుక్రవారం వెల్లడించింది. సీఏఏ రాజ్యాంగ విరుద్ధమని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై తీర్పు వచ్చే వరకు ఆ చట్టం అమలును నిలిపివేయాలని కేరళకు చెందిన ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ ఇటీవల అత్యున్నత న్యాయస్థానాన్ని కోరింది. సీఏఏ అమలుపై కొన్ని వర్గాల నుంచి తీవ్ర వ్యతిరేకత, నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఇది రాజ్యాంగ విరుద్ధం, వివక్షాపూరితమైందంటూ ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (ఎఐఓఒ) అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చట్టం అమలును నిలిపివేయాలని తన పిటిషన్‌లో పేర్కొంది. అలాగే అత్యవసర విచారణ చేపట్టాలని కోరింది. సీఏఏ బిల్లుపై మొత్తం 237 కేసులు ఉన్నాయని వాటన్నింటినీ మార్చి 19న విచారిస్తాం అన్ని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ పిటిషనర్ల తరఫు న్యాయవాదులకు తెలిపారు.

## కవిత అరెస్ట్ సక్రమమే

- ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్
- పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు
- స్పష్టం చేసిన ఇడి అధికారులు

హైదరాబాద్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

దిల్లీ మద్యం కేసులో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశాక ఢిల్లీకి తరలించే ప్రయత్నాల్లో ఉన్నారు. ఉదయం నుంచి సుదీర్ఘ సోదాల అనంతరం ఈడీ అధికారులు కవితను అరెస్టు చేస్తున్నట్లు ప్రకటించారు. కవిత అరెస్టుపై ఆమె సోదరుడు, మాజీ మంత్రి కేటీఆర్ ÷ర్ అయ్యారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా ఎలా అరెస్టు చేస్తారంటూ ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ ను ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఈడీ అధికారులు ప్రీవెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ – పీఎంఎల్ యాక్ట్ ద్వారా అరెస్టు చేసినట్లు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం. 5.20 గంటలకు అరెస్ట్ చేసినట్లు ప్రకటించారు. అసిస్టెంట్ డైరెక్టర్ జోగేందర్ పేరుతో అరెస్ట్ చేస్తున్నట్లు వెల్లడించారు. 'ఎంఎల్సీ కవిత.. మనీల్యాండరింగ్ నిరోధక చట్టం –2002 కింద శిక్షార్హమైన నేరానికి పాల్పడ్డారని విశ్వసించేందుకు నా వద్ద కారణాలు ఉన్నాయని ఈడీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఉన్న జోగేందర్ అనే నేను తెలియజేస్తున్నాను. మనీల్యాండరింగ్ చట్టంలోని సెక్షన్ 19లోని సబ్ సెక్షన్(1) కింద నాకు ఉన్న అధికారాల మేరకు ఎంఎల్సీ కవితను అరెస్ట్ చేస్తున్నానని తెలియజేస్తున్నాను. సాయంత్రం 5 గంటలకు అరెస్ట్ చేశాం. అరెస్టుకు గల కారణాలను వివరిస్తూ 14 పేజీలతో కూడిన రిపోర్టును కవితకు అందజేశాం.' అని నోటీసులో పేర్కొన్నారు. అరెస్టుపై స్పందించిన కవిత, ఆమె కుటుంబ సభ్యులు ఈడీ అధికారులతో సంపూర్ణంగా సహకరిస్తామని తెలిపారు. ఈ అరెస్టును అక్రమ అరెస్టుగా అభివర్ణించిన గులాబీ నేతలు న్యాయపరంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్యయుతంగా ఎదుర్కొంటామని అన్నారు. కవిత తరలింపునకు ఆటంకాలు లేకుండా రోప్ పార్టీ ఏర్పాట్లు చేశారు. అరెస్టుని అడ్డుకోవద్దని, పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా వ్యవహరించాలని కోరిన కేటీఆర్, హరీష్ రావు, ఇతర పార్టీ సీనియర్ నాయకులు అన్నారు. కవిత అరెస్టుతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడకుండా అధికారులు పటిష్ఠ చర్యలు చేపట్టారు. ఆమె ఇంటి వద్దకు భారీగా పోలీసు బలగాలను మోహరించారు. అరెస్టుపై ఈడీ జేడీ భాను ప్రియ మీనాతో కేటీఆర్ కు వాగ్వాదం జరిగింది. దీంతో కేటీఆర్ కు ఈడీ జేడీ మీనా అరెస్ట్ వారెంట్ ఇచ్చారు. ఈ క్రమంలో ఎమ్మెల్సీ కవితను కాసేపట్లో దిల్లీకి తరలించనున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి విస్తారా లో రాత్రి 8:45 నిమిషాలకు కవితను దిల్లీకి తీసుకెళ్లనున్నారు.

## సిఎం సెక్యూరిటీ నంబర్ ప్లేట్ల మార్పు



- టిఎస్ స్థానంలో టిజి తగిలింపు

హైదరాబాద్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

తెలంగాణలో శుక్రవారం నుంచి వాహనాల నెంబర్ ప్లేట్లను టీజీ పేరుతో రిజిస్ట్రేషన్ చేయడం అమల్లోకి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి కాన్వాయ్‌కి సైతం అధికారులు నెంబర్ ప్లేట్లను మార్చారు. సెక్రటేరియట్ లో ముఖ్యమంత్రి వెహికిల్స్ కు టీఎస్ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను సెక్యూరిటీ సిబ్బంది తొలగించి వాటి స్థానంలో టీజీ పేరుతో ఉన్న నెంబర్ ప్లేట్లను బిగించారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు, మనోభావాలకు భిన్నంగా టీఎస్ పేరుతో వాహనాల రిజిస్ట్రేషన్లకు శ్రీకారం చుట్టిందనే కారణంతో కాంగ్రెస్ ప్రభుత్వం టీఎస్ స్థానంలో టీజీ మార్చివేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం నుంచి గెజిట్ నోటిఫికేషన్ నెంబర్లు రానున్నాయి. అయితే టీజీ సీరీస్ కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకునే వాహనాలకు మాత్రమే తప్పనిసరి చేయగా పాత వాహనాలకు మాత్రం పాత నెంబర్లే కొనసాగనున్నాయి.

## ప్రజల ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం

- ప్రధాన సమస్యలపై ఫోకస్ పెట్టని విపక్షం
- మోడీ వికసిత భారత్ పేరుతో డంబాచారం

న్యూఢిల్లీ, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

వికసిత భారత్ పేరుతో ప్రకటనలు మార్మోగుతున్నాయి. ప్రజలకు ఎలా మేలు చేశారో మోడీ గ్యారెంటీలతో ప్రకటనలు గుప్పిస్తున్నారు. కానీ సామాన్యులకు మాత్రం ఏం మేలు జరిగిందో చెప్పడం లేదు. ఉచిత రేషన్ అంటున్నారు. కోట్లాది ఇళ్లు కట్టామని అంటున్నారు. ఇన్ని చేసినా ప్రజల జీవితాలు మాత్రం మారలేదు. కేంద్రప్రభుత్వం తీసుకుంటున్న ఆర్థిక విధానాలు సామాన్యులకు గుదిబండగా మారుతున్నాయి. వారి ఆర్థిక జీవనచిత్రం ఛిద్రం అవుతోంది. తాజాగా కేంద్ర ఆర్థికశాఖ తీసుకున్న నిర్ణయం సామాన్యులకు శరాఘాతంగా మారింది. ఈ విషయాలపై పార్లమెంటులో ఎక్కడా చర్చించడం లేదు. రాజకీయంగా తమకు లబ్ది చేకూర్చే విషయాలపై మాత్రమే విపక్షాలు గొంతెత్తుతున్నాయి. అందుకోసం పార్లమెంట్ సమావేశాలను స్తంభింప చేస్తున్నాయి. నిజానికి అంతకు మించిన సంక్షోభం ఇప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా పాన్ నంబర్‌తో ఆధార్ లింక్ చేయడం...వచ్చే ఆర్థిక సంవత్సరం జీవితబీమా మొత్తంపై టాక్స్ విధిస్తూ తీసుకున్న నిర్ణయాలు పేద,మధ్య తరగతి ప్రజలపై పెనుభారంగా మారబోతోంది. ఈ దొంగ దోపిడీ నిర్ణయాలను విపక్షాలు కనీసం గమనించినట్లుగా కూడా లేదు. ఇప్పటికే పాన్‌తో ఆధార్ లింక్ అయివుంటే ఫర్వాలేదు.. కానీ లింక్ చేయాల్సిందే. దీనికి కూడా ఐటి విభాగం ఒక్కో వ్యక్తికి వేయ రూపాయలు వసూలు చేస్తోంది. ఇక నెట్ సెంటర్లలోకి వెళ్లి లింక్ చేసుకోవాలంటే అదనంగా మరో 200 రూపాయలు కట్టాల్సి వస్తోంది. ఇది సామాన్యులపై ఎంతగా భారం పడుతుందో కేంద్ర పాలకులు గమనించడం లేదు. ప్రతి పనికీ ఆధార్, పాన్ అవసరం కావడంతో ప్రజలు తప్పనిసరిగా లింక్ చేసుకుం టున్నారు. ఇదికూడా కేంద్రానికి ఆదాయ వనరుగా మారింది. ఇలా లింక్ చేయడం వల్ల కేంద్రానికి కనీసంగా ఓ 40,50వేల కోట్ల ఆదాయం సమకూర బోతోంది. అలాగే లింక్ చేయకుంటే 50వేలకు పైగా లావాదేవీలపై పదివేల వరకు పెనాల్టీ కట్టాల్సి వస్తుంది. ఇది ప్రజల్లోకి పెద్దగా వెళ్లడంలేదు. దీనిని వెంటనే ప్రజలు గమనించి ముందుకు వెళితే మంచిది. ఇకపోతే ప్రజలు పైసాపైసా పొదుపు చేసుకుని కట్టే జీవితబీమా పాలసీపైనా ఇప్పటికే జిఎస్టీ వసూలు చేస్తున్నారు. హెల్త్ పాలసీలపైనా జిఎస్టీ పేరుతో దండుకుంటున్నారు. గత ఏప్రిల్ నుంచి ఇది అమల్లోకి వచ్చింది. ఎవరైనా కూడా కొత్తగా జీవితబీమా చేయదల్చుకుంటే... పాలసీ మెచ్యూరిటీ అయిన తరవాత వచ్చే రాబడిపైనా పన్ను విధించబోతున్నారు. ఇది కనీసం 6శాతంగా ఉండబోతోంది. మోడీ ప్రభుత్వం ఇలా ప్రజలను వేపుకుతింటున్న తీరును ప్రజలు గమనించాలి. ఇప్పటికే గ్యాస్ సిలిండర్ ధరలు మోత మోగిస్తున్నాయి. అయితే తెలివిగా ఎన్నికల ముందు వంద రూపాయలు తగ్గించారు. పెట్రోధరలు మంటపెడుతున్నాయి. పెద్దనోట్ల రద్దు మొదలు జీఎస్టీ వరకు ప్రజల జీవితాలను మోడీ ఆర్థిక విధానాలు అస్తవ్యస్తం చేస్తున్నాయి. ఢిల్లీలో కూర్చుని తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. అచ్ఛేదిన్‌కు నిర్వచం లేకుండా పోయింది. కేవలం కొందరి స్వార్థం కోసం, కొందరి ప్రయోజనాల కోసం 90శాతం భారతీయులు ఇబ్బందులు పడాల్సిన దుర్భర పరిస్థితులు దేశంలో నెలకొన్నాయి. అయినా తమేదో ఘనకార్యం చేస్తున్నట్లుగా బిజెపి పాలకులు బాకాలు ఊదుతున్నారు. కాంగ్రెస్ కూడా ఇలాంటి సమస్యలపై ఫోకస్ చేయడం లేదు. వారు కూడా ఓట్ల కోసం నగదు బదిలీ పథకాలనే నమ్ముకున్నారు. మహిళలకు ఏటా లక్ష వరకు ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు. ఇప్పటికే జీఎస్టీ భయాలు వెన్నాడుతున్నా వాటిని సవరించి ఆదుకుంటామన్న ఒక్కమాట కూడా ప్రభుత్వం నుంచి రావడం లేదు. దీంతో ప్రజలకు ఈ ప్రభుత్వం భరోసగా లేదన్న విషయం అర్థం అవుతోంది. విపక్షాలు కూడా సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌లో అవకాశాలు వచ్చినా వదులుకుని, గొడవలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సమస్యను సమస్యగా చర్చించడంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులు పూర్తిగా విఫలమయ్యారు. పార్లమెంటులో సమస్యలను ప్రస్తావించడం కన్నా గొడవ చేసి వాయిదా వేయించడంలోనే గత పదదేళ్ల కాలం గడిపారు. కనీసం ఈ పార్లమెంట్ సమావేశాల్లో అయినా ప్రజలు ఎదుర్కొంటున్న అనేకానేక ఆర్థిక సమస్యలపై సమగ్ర చర్చకు పట్టుబట్ట లేదు. అందుకు అనుగుణంగా వాతావరణం సృష్టించుకోవాలి. మంచిరోజులు ముందు న్నాయని చెప్పి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ వల్ల ప్రజలకు మంచిరోజులు పోయాయి. ప్రధాని మాటల్లో మాత్రమే వినిపించే 'అచ్ఛేదిన్' ప్రజలను దుర్భర పరిస్థితుల్లోకి నెట్టిందని గుర్తించడం లేదు. ప్రస్తుతం పరిస్తితులు మాత్రం దేశాన్ని కలవరపెడు తున్నాయి. దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గడంలేదు. ద్రవ్యోల్బణం అదుపు కాలేదు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు అభివృద్ధిని కాంక్షించి నరేంద్ర మోడీకి మరోమారు అధికారం అప్పగించారు. కానీ జరుగుతున్న దేమిటి..? ప్రజల ధన, మాన, ప్రాణాలకే రక్షణ కరువైపోయింది. కేంద్ర సర్కారు ఉరుము లేని పిడుగులా పెద్దనోట్ల రద్దు నిర్ణయాన్ని ప్రకటించిన కారణంగా.. ఆ తర్వాత పరిణామాలు దేశ ప్రజలతో పాటు ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. పెద్ద నోట్లరద్దు వల్ల ప్రజల ప్రాణాలు పోవడం, కంపెనీలు మూతపడి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దెబ్బతినడం తప్ప ఎలాంటి ప్రయోజనం కలుగలేదు. ఇంట్లో ఉండే మహిళలు అత్యవసర సమయంలో ఖర్చు పెట్టుకొనేందుకు చేసే పొదుపు కూడా ఆవిరయ్యింది. దేశ ఆర్థిక వ్యవస్థ బలహీనపడింది. నిజానికి ప్రభుత్వాలు తీసుకొనే నిర్ణయాలు, చర్యలు దేశ ప్రగతికి, మెరుగైన జీవితానికి ఉపయోగపడాలి. ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి ఉపయోగపడాలి. కానీ మోడీ తీసుకుంటున్న ఏ నిర్ణయం కూడా ప్రజల జీవితాలను మెరుగు పరిచేలా లేదు. ప్రజల నడ్డివిరిచే నిర్ణయాలు వెనక్కి తీసుకోకుంటే ప్రజల నిర్ణయాలకు పాలకులు బలికాక తప్పదు. ఈ విషయాలను గమనించి అధికార, విపక్ష పార్టీలు చర్చకు పెట్టాలి. అప్పుడే ప్రజలు స్వాగతిస్తారు.

# ఎమ్మెల్సీ కవితకు ఈడి షాక్

- ఎమ్మెల్సీ కవితకు ఈడి షాక్
- బృందాలుగా వచ్చి కవిత ఇంట్లో సోదాలు
- స్టేట్‌మెంట్ రికార్డ్ చేసిన అధికారులు
- ఆమె ఫోన్లను సీజ్ చేసిన అధికార బృందం
- సోదాల సమయంలో ఇంట్లోనే ఉన్న కవిత, ఆమె భర్త
- ఇంటి వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు
- తాజా పరిణామాలతో కెసిఆర్‌తో సమావేశమైన బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత ఇంటిపై ఐటీ, ఈడీ సోదాలు జరుగుతున్నాయి. ఢిల్లీ నుంచి కవిత నివాసానికి వచ్చిన 10 మంది అధికారుల బృందం ఈ సోదాలు చేపట్టింది. ఐటీ, ఈడీ అధికారులతో కలిసి జాయింట్‌గా.. మొత్తం నాలుగు టీమ్‌లుగా ఏర్పడి తనీఖీలు చేస్తున్నారు. మరోవైపు కవిత నివాసం ముందు భారీగా పోలీసులు మోహరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు, అభిమానులు.. పెద్ద ఎత్తున కవిత ఇంటికి చేరుకున్నారు. పార్లమెంట్ ఎన్నికల ముందు ఈ సోదాలతో బీఆర్ఎస్‌లో ఒకింత ఆందోళన మొదలైంది. కాగా.. ఢిల్లీ లిక్కర్ కేసులో కవిత నిందితురాలుగా ఉన్న విషయం తెలిసిందే. పలుమార్లు విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపినప్పటికీ ఈ మధ్య హాజరుకాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు షాక్ తగిలింది. బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో ఈడీ అధికారులతో కలిసి ఐటీ అధికారులు సోదాలు చేపట్టారు. ఢిల్లీ లిక్కర్ స్కాం కేసుకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఇద్దరు మహిళా అధికారులతో సహా 10 మంది అధికారులు సోదాల్లో పాల్గొన్నారు. కవితతో పాటు ఆమె భర్త వ్యాపారాలపైనా ఈడీ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇంట్లోకి ఎవరినీ అనుమతించడం లేదు. ఈ క్రమంలో కవిత రెండు ఫోన్లను అధికారులు సీజ్ చేశారు. ఆమె స్టేట్‌మెంట్ ను రికార్డు చేసినట్లు సమాచారం. మరోవైపు, కవిత నివాసం దగ్గర భారీగా పోలీసులు మోహరించారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో కవిత ఇంటికి చేరుకున్న ఈడీ అధికారులు దాదాపుగా మూడు గంటల పాటు సోదాలు చేపట్టారు. ఇంట్లోనే కవితో పాటుగా ఆమె భర్త అనిల్ ఉన్నారు. సుప్రీంకోర్టులో కేసు ఉన్నా.. సోదాలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు కవిత న్యాయవాది సోమా భరత్. కవితను కలవడానికి వెళ్తే లోపలికి అనుమతించట్లేదని చెప్పారు. సోదాలు ముగిసిన తర్వాత కవితను కలవండని ఈడీ అధికారులు తనకు సూచించినట్లుగా వెల్లడించారు. సుప్రీంకోర్టులో కవిత పిటిషన్ విచారణను ఈడీ పట్టించుకోదా తీర్పు వచ్చేదాకా ఎలాంటి చర్యలు ఉండవని గతంలో ఈడీ హామీ ఇచ్చింది. ఈ టైంలో ఈ సోదాలు ఎందుకని ప్రశ్నించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆమెను అరెస్ట్ చేసే అవకాశం లేదన్నారు. కవిత ఇంట బయటే సోమ భరత్ వెయిట్ చేస్తున్నారు. మరోవైపు సోదాలు జరుగుతున్నంత సేపు ఇంట్లోకి ఎవరిని అనుమతించవద్దని సీఆర్పీఎఫ్ జవాన్లకు ఈడీ అధికారులు చెప్పారు. ఇదిలావుంటే కవిత ఇంట్లో సోదాల నేపథ్యంలో బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్.. కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్ కుమార్, ప్రశాంత్ రెడ్డితో కీలక భేటీ నిర్వహించారు. ఆమెను ఈడీ అరెస్ట్ చేస్తే న్యాయపరంగా ఎలా ముందుకెళ్లాలనే విషయమై సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసుకు సంబంధించి విచారణకు హాజరు కావాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కవితకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ నోటీసులు ఇచ్చిన విషయం విదితమే. అయితే తనపై ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకోకుండా ఆదేశించాలని కోరుతూ ఆమె సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానం విచారణ చేపట్టనుంది. మద్యం కేసులో కవిత గతేడాది మార్చిలో ఈడీ ఎదుట చాలాసార్లు హాజరయ్యారు. హైదరాబాద్‌లోని ఆమె నివాసంలో సిబిఐ ఆమెను సాక్షిగా విచారించింది. తాజాగా కవితను లిక్కర్ స్కామ్ లో నిందితురాలిగా పేర్కొంటూ సిబిఐ నోటీసులు జారీ చేసింది. సీఆర్‌పీసీ 41ఏ కింద విచారణకు హాజరు కావాల్సిందిగా ఆమెకు సమన్లు వచ్చాయి. దీంతో కవిత మళ్లీ సిబిఐ, ఈడీ ఎదుట హాజరుకావాలా వద్దా అనే అంశంపై నేడు సుప్రీంకోర్టులో జరగనున్న విచారణ కీలకంగా మారనుంది. లిక్కర్ స్కామ్ కేసులో ఢిల్లీ సిఎం, ఆప్ నేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఈడీ ఇటీవల వరుసగా సమన్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈకేఎస్‌లో ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా అరెస్టయ్యారు.




## ఇడుపులపాయ వేదికగా నేడు అభ్యర్థుల జాబితా

- రంగం సిద్ధం చేసిన వైకాపా నాయలు
- నేడు ఇడుపులపాయలో తండ్రి సమాధి వద్ద జగన్ నివాళి
- 18న శ్రీకాకుళం నుంచి ఎన్నికల ప్రచారం ఖరారు

అమరావతి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

లోక్‌సభతో పాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు నేడుషెడ్యూల్ ప్రకటించనుంది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ నేపథ్యంలో కోడ్ తక్షణం అమలులోకి రానుండగా.. అభ్యర్థుల ఖరారు.. ఎన్నికల ప్రచారాల హోరుతో ప్రధాన పార్టీలు రాష్ట్ర రాజకీయాల్ని వేడెక్కించబోతున్నాయి. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటన ఉండగా.. అదే సమయంలో ఏపీలో మరో ఘట్టం ఆవిష్కృతం కాబోతోంది. అధికార వైఎస్సార్‌సీపీ మొత్తం 175 స్థానాలకు, లోక్‌సభ 25 స్థానాలకు ఒకేసారి అభ్యర్థుల్ని ప్రకటించేందుకు రంగం సిద్ధం చేసుకుంది. వైఎస్సార్ జిల్లా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ నుంచి పార్టీ అధినేత, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభ్యర్థుల ప్రకటన చేయబోతున్నారు. గత ఎన్నికల సమయంలోనూ ఆయన ఇలాగే ప్రకటించారు. ఎన్నికల కోసం అభ్యర్థుల విషయంలో వైఎస్సార్‌సీపీ తొలి నుంచి వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోంది. సామాజిక సమీకరణాలు, స్థానిక పరిస్థితుల ప్రభావం, అభ్యర్థుల గెలుపోటములపై నిర్వహించే సర్వేల ఆధారంగా.. ఇప్పటికే 70కి పైగా అసెంబ్లీ, 20కి పైగా పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థుల్ని ఖరారు చేసింది. మిగతా స్థానాల్లో కొన్నింట్లో సిట్టింగ్‌లకే అవకాశం కల్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. భారీగా మార్పులు లేకుండా ఇప్పటికే పూర్తిస్థాయి జాబితా సిద్ధమైనట్లు సమాచారం. రేపు అధికారిక ప్రకటన వెలువడుతుండడంతో ఇటు వైఎస్సార్‌సీపీ శ్రేణులు.. అటు రాజకీయ వర్గాలు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. మరోవైపు ప్రధాన ప్రతిపక్షం టీడీపీ మరోసారి పొత్తు రాజకీయాన్నే నమ్ముకుంది. జనసేన, బీజేపీలతో కూటమిగా ఈ ఎన్నికలకు చంద్రబాబు వెళ్తున్నారు. ఇప్పటికే సీట్ల పంపకంపై చర్చలు జరగ్గా.. అభ్యర్థుల్ని ప్రకటించడం కూటమిలో చిచ్చును రాజేస్తోంది. చాలా చోట్ల అసంతృప్తులు రాజీనామాలకు దిగుతున్నారు. ఆశావహులు, వాళ్ల వాళ్ల అనుచరులు.. పొత్తు అభ్యర్థికి సహకారం ఉండబోదని తెగేసి చెబుతున్నారు. ఇకపోతే ఇప్పటికే 12 లిస్టుల ద్వారా నియోజకవర్గాల ఇంఛార్జులను ప్రకటించిన సీఎం జగన్.. గెలుపు అవకాశాలు తక్కువగా ఉన్నాయని భావిస్తే నిర్మొహ మాటంగా పక్కనపెడుతున్నారు. అనేక చోట్ల అసంతృప్త గళాలు వినిపిస్తూనే ఉన్నాయి. దాదాపు ప్రతి రోజూ సీఎం జగన్ వివిధ నియోజకవర్గాల నేతలను సీఎంవోకు పిలిపించుకుని మాట్లాడుతూనే ఉన్నారు. ఇంఛార్జీలనే అభ్యర్థులుగా ప్రకటిస్తారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ.. వైఎస్ జగన్ మార్పుల కారణంగా బీఫామ్ వచ్చే వరకూ అభ్యర్థిత్వంపై క్లారిటీక లేదు. అభ్యర్థుల ప్రకటనలో 2019 విధానాన్నే అనుసరిస్తున్నారు. మార్చి 16వ తేదీన వైసీపీ్ ÷నైల్ జాబితా రిలీజ్ చేస్తారని తెలిసింది. మార్చి 16వ తేదీన వైఎస్ జగన్ వైఎస్ఆర్ జిల్లా ఇడుపులపాయను సందర్శించనున్నారు. అక్కడే వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద వైసీపీ తరుపున అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల జాబితాను జగన్ ప్రకటించ నున్నారు. అయితే 2019 శాసనసభ ఎన్నికల సమయంలోనూ ఇడుపులపాయ నుంచే వైఎస్ జగన్ అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. ఈ సారి కూడా అదే సెంటిమెంట్ ఫాలోకానున్నారు. అభ్యర్థుల ప్రకటన తర్వాత ఉత్తరాంధ్ర నుంచి వైఎస్ జగన్ ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారు. ప్రచార రూట్ మ్యాప్ సిద్ధమైంది. ఈ నెల 18న శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రచారాన్ని ప్రారంభించనున్నారు జగన్. అదే రోజు విజయవాడ వెస్ట్, నెల్లూరు రూరల్‌లో జగన్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు సీఎం జగన్. ఇలా 2 లేక 3 బహిరంగ సభలు లేదా రోడ్ షోలు ఉండేలా షెడ్యూల్ రూపకల్పన చేస్తున్నారు. ఇప్పటికే పార్టీ నేతలు రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు 77 అసెంబ్లీ 23 పార్లమెంట్ ఇంచార్జిలను మార్చిన సీఎం జగన్? ఈ పర్యటనల లోనే ఎన్నికల మ్యానిఫెస్టో విడుదల చేయనున్నారు. తెలుగుదేశం పార్టీ ఇప్పటికే అభ్యర్థుల్ని ప్రకటించింది. మరో పదహారు స్థానాలకు రేపోమాపో అభ్యర్థుల్ని ఖరారు చేయనున్నారు. బీజేపీకి కేటాయించిన స్థానాలపై ఆ పార్టీ కసరత్తు పూర్తి చేసింది. షెడ్యూల్ విడుదలవగానే.. ఢిల్లీలో ఆ పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ అభ్యర్థుల జాబితాను విడుదల చేస్తుంది. పన్ కల్యాణ్ కూడా ఇప్పటికే పార్టీ నేతలకు.. అభ్యర్థులపై స్పష్టత ఇచ్చారు.

## మంత్రిగా పుట్టిన ఊరుకు రావడం ఆనందంగా ఉంది

- నాలుగులేన రోడ్లకు శంకుస్థాపన చేసిన కోమటిరెడ్డి
- కవిత వ్యవహారంలో బిజెపి,బిఆర్ఎస్ డ్రామాలని ఎద్దేవా

నల్లగొండ, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

మంత్రి అయిన తర్వాత అభివృద్ధి పనులకు నేను పుట్టిన గ్రామానికి రావడం చాల సంతోషంగా ఉందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. నార్కెట్‌పల్లి మండలం బ్రహ్మణ వెల్లంల గ్రామంలో శుక్రవారం నల్లగొండ నుంచి బ్రాహ్మణ వెల్లంల, బ్రాహ్మణ వెల్లంల నుంచి చిట్యాల వరకు నాలుగు లైన్ల రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. వచ్చే ఏడాది వర్ష కాలం వచ్చేనాటికి బ్రహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. అలాగే ఆరు నెలల్లో డబుల్ రోడ్డును పూర్తి చేస్తామని చెప్పారు. తాను పుట్టి పెరిగిన ఊరికి ఎంత చేసినా తక్కువే అన్నారు. ప్రతీక్ పేరు మీద లైబ్రరీ నిర్మాణం చేసుకుందామని చెప్పారు. గ్రామాన్ని సోలార్ గ్రామం ప్రాజెక్టుగా ఎంపిక చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంట్లో ఈడీ సోదాలపై మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఇది బీఆర్ఎస్, బీజేపీ పార్టీలది మ్యాచ్ ఫిక్సింగ్ అని ఆరోపించారు. కవిత ఇంట్లో ఈడీ రైడ్స్ ఓ డ్రామా అని ఇదంతా మోదీ, అమితాషా నాటకలేనని విమర్శించారు. బీజేపీని ప్రజలు నమొద్దని చెప్పారు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయంలో మున్సిపాలిటీ సిబ్బందికి శానిటేషన్ కిట్స్ పంపిణీ అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడారు. లిక్కర్ స్కామ్ లో సిసోడియాని అరెస్ట్ చేసినప్పుడే కవితనూ అరెస్ట్ చేయాల్సింది కాదా అని మంత్రి కోమటిరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు కవిత ఇంట్లో రైడ్స్ చేసి తెలంగాణలో లోక్ సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు సాధించాలని బీజేపీ ప్రయత్నిస్తోందంటూ మంత్రి కీలక వ్యాఖ్యలు చేశారు. లిక్కర్ స్కాం లో కవిత అరెస్ట్ కావడం ఖాయమని జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. మధ్యాహ్నం 2 గంటల సమయంలో కవిత ఇంటికి చేరుకున్న ఈడీ అధికారులు దాదాపుగా మూడు గంటల పాటు సోదాలు చేస్తున్నారు. ఇంట్లోనే కవితో పాటుగా ఆమె భర్త అనిల్ ఉన్నారు. కవిత ఫోన్లను అధికారులు సీజ్ చేశారు.

## కాంగ్రెస్‌కు మరో షాక్.. పార్టీకి ఎంపీ అబ్దుల్ ఖలీక్ గుడ్‌బై

అస్సాం, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

సార్వత్రిక ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి వరుస దెబ్బలు తగులుతున్నాయి. మాజీ ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు వరుసగా పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే పలువురు హస్తం పార్టీని వీడారు. తాజాగా మరో ఎంపీ కాంగ్రెస్‌కు గుడ్ బై చెప్పారు. అస్సాం కాంగ్రెస్ ఎంపీ అబ్దుల్ ఖలీక్ పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు ఆయన రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గేకు పంపించారు. రిజైన్ చేసిన విషయాన్ని ట్విట్టర్‌లో ఆయన తెలియజేశారు. కాంగ్రెస్‌తో ఉన్న 25 ఏళ్ల బంధాన్ని తెంచుకోవాలని నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు. రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేకు పంపినట్లు వెల్లడించారు.

## పంటలు నష్టపోయిన రైతులకు పదివేల పరిహారం

- కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కరువు రాక
- రైతన్నలు, చేనేత కార్మికుల బలవన్మరణాలు
- వ్యవసాయాన్ని అధఃపాతాళానికి తీసుకెళ్లిన రేవంత్
- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్

హైదరాబాద్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

కరువుతో పాటు పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని బిఆర్ఎస్ డిమాండ్ చేసింది. నీరు అందక, కరెంట్ లేక పంటలు ఎండిపోయిన రైతులను గుర్తించి ఎకరాకు పదివేల పరిహారం అందించాలని ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇస్తామని మోసం చేసిందని ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయుల డీఏలు చెల్లించలేదని తెలిపారు. దివ్యాంగు లకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణమని మోసం చేశారన్నారు. వంద రోజుల కాంగ్రెస్ పాలనలో చేసిందేమి లేదని ఎద్దేవా చేశారు. అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఉన్నది వచ్చిన కరవు కాదు.. కాంగ్రెస్ తెచ్చిన కరవు అని విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వచ్చింది.. రాష్ట్రంలో కరువు వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. కాంగ్రెస్ రాగానే ఆత్మహత్యలు మొదలయ్యాయని అన్నారు. ఇదేనా మీ పాలన అంటూ కాంగ్రెస్‌పై ధ్వజమెత్తారు. హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్ల బలవన్మరణాలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 174 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని హరీశ్‌రావు తెలిపారు. కావాలంటే ఆత్మహత్య చేసుకున్న రైతన్నల పేర్లు, ఫోన్ నెంబర్లు, గ్రామాల పేర్లతో కూడిన వివరాలను కూడా అందజేస్తానని మీడియాకు తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక ఉపాధి కోల్పోయి 38 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారని.. పనిలేక సిరిసిల్లలో నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంటే మళ్లీ పాత కాంగ్రెస్ పాలన స్టార్ట్ అయ్యిందని చెప్పారు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలాగే నేతన్నలు, చేనేత ఆత్మహత్యలు జరిగాయని గుర్తుచేశారు. ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. రాష్ట్రంలో కరువు తెచ్చిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌ను నమ్ముకున్నందుకు రైతుల కుటుంబాలు, చేనేత కుటుంబాలు, ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డున పడ్డాయని తెలిపారు. ఇది వంద రోజుల పాలనలో కాంగ్రెస్ సాధించుకున్న అప్రతిష్ట అని విమర్శించారు. ఈ ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఇది కచ్చితంగా కాంగ్రెస్ ఫెయిల్యూర్ అని వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు.. కాంగ్రెస్ పాలనతో పొలాలకు మంటలు అంటూ విమర్శలు చేశారు. పాలనలోకి రాగానే రైతు రుణమాఫీ చేస్తామని అన్నారని.. కానీ దానిపై అతీగతి లేదని హరీశ్ రావు అన్నారు. రైతు రుణమాఫీపై ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని తెలిపారు. ఆసరా ఫించన్లు పెంచుతామని.. ఉన్న పెన్షన్లు సరిగ్గా ఇవ్వడం లేదని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణ పరువు పెంచే ప్రయత్నం చేస్తే.. రేవంత్ రెడ్డి కరువు పెంచడంలో పోటీ పడుతున్నారని ఎద్దేవా చేశారు. దేశమంతా కరువు ఉందని చేతగాని మాటలు చెబుతూ.. రైతుల నోట్లో మట్టిగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో పచ్చటి పొలాలు కనిపిస్తే.. పదేండ్ల తర్వాత రైతులు తమ పంట పొలాల్లో మంటలు పెట్టుకునే పరిస్థితులు రాష్ట్రంలో కనిపిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేసీఆర్ వ్యవసాయాన్ని శిఖరాగ్రంలో నిలబెడితే.. రేవంత్ రెడ్డి శిథిలావస్థలోకి నెడుతున్నారని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేసీఆర్ హయాంలో తాగునీటికి, సాగునీటికి లోటులేని పరిస్థితులు ఉంటే.. రేవంత్ రెడ్డి పాలనలో కన్నీళ్లకు కొరత లేని పరిస్థితి కనిపిస్తుందని అన్నారు. ఇంటింటికీ నీళ్లు ఇచ్చేందుకు మిషన్ భగీరథ పథకాన్ని కేసీఆర్ తీసుకొస్తే.. రేవంత్ రెడ్డి రాజ్యంలో ఖాళీ బిందెల ప్రదర్శన కనిపిస్తుందని అన్నారు. ఆయన సొంత నియోజకవర్గం కొడంగల్‌లో కూడా ఇవే పరిస్థితులు కనిపిస్తున్నాయని చెప్పారు. ఖమ్మం పట్టణంలో అయితే మూడు రోజులకు ఒకసారి నీళ్లు వస్తున్నాయని తెలిపారు. కేసీఆర్ హయాంలో ప్రతిరోజు ఇంటింటికీ తాగునీరు వచ్చిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వంద రోజుల్లోనే ఇవన్నీ ఏమైపోయాయని ప్రశ్నించారు. పక్కన కర్ణాటక రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ పార్టీనే అధికారంలో ఉంది కదా.. వాళ్లను అడిగి సాగు నీరు కాకపోయినా కనీసం తాగు నీరు అయినా ఎందుకు తీసుకురాలేకపోతున్నారని నిలదీశారు.

## హింసలేని, రీపోలింగ్‌కు ఆస్కారం లేని ఎన్నికలు

- అప్రమత్తంగా ఉంటూ ఆదేశాలు పాటించాల్సిందే
- ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా

అమరావతి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):

హింసలేని, రీపోలింగ్‌కు ఆస్కారం లేని ఎన్నికలే లక్ష్యంగా ఈ సారి ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు. ఎక్కడ హింసాత్మక ఘటనలు జరిగినా ఎస్పీలదే బాధ్యత అని, ఘటనపై తక్షణం చర్యలు తీసుకోకపోతే ఎస్పీలపై చర్యలు తీసుకుంటామని సీఈఓ అన్నారు.'ఎన్నికల కోడ్ అమలు నుంచి పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి పెడతామని, పార్టీ అనుబంధ ఛానళ్లలో అనుకూల వార్తలు వస్తే ఆ వ్యయాన్ని సదరు పార్టీ, అభ్యర్థుల ఖాతాల నుంచే చేసిన వ్యయంగా భావిస్తామని ముఖేష్ కుమార్ మీనా స్పష్టం చేశారు. ఎంసీఎంసీ కమిటీలు ఈ తరహా వార్తలను, ప్రచారాలను నిశితంగా పరిశీలన చేస్తున్నాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకూ అన్ని రాజకీయ పార్టీల నుంచి 155 ప్రకటనల కోసం ఈసీకి దరఖాస్తులు వచ్చాయి. ఎమ్మెల్యేకు 40 లక్షలు, ఎంపీ అభ్యర్థికి 95 లక్షల వ్యయాన్ని మాత్రమే ఈసీ ఎన్నికల వ్యయంగా అనుమతించింది. నామినేషన్ల చివరి తేదీ నుంచి అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిగణనలోకి తీసుకుంటాం. ప్రభుత్వ ఉద్యోగులు ఏ పార్టీ ప్రచారంలో పాల్గొనకూడదని సర్వీసు నిబంధనల్లోనే ఉంది. అలాంటి ఉదంతాలు వస్తే క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని ముఖేష్ కుమార్ మీనా వెల్లడించారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# జగన్, కాటసాని రామిరెడ్డిలు మహానటులు

**బీసీ జనార్ధన్ రెడ్డి కౌంటర్!**

**అమరావతి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిలు మహానటులు..ఒకరిని మించి మరొకరు తమ నటనతో బనగానపల్లె ప్రజలకు మాంచి యాక్షన్ కామెడీ సినిమా చూపించారని, తమ అసమర్థతను తామే ఘనంగా చాటి చెప్పుకున్నందుకు ధన్యవాదాలు అని బనగానపల్లె టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్థన్ రెడ్డి ఎద్దేవా చేశారు. బనగానపల్లె పట్టణంలో 100 పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి, కాటసాని రామిరెడ్డిలు తనపై చేసిన విమర్శలకు బీసీ జనార్థన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. బనగానపల్లె టీడీపీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టి మరీ వరుస ప్రశ్నలతో, పంచ్ డైలాగులతో స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. బనగానపల్లె పట్టణంలో గత నాలుగేళ్లుగా సాగుతున్న 100 పడకల ఆసుపత్రికి ఎన్నికల కోడ్‌కు సరిగ్గా 2 రోజులు మందు సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ..బనగానపల్లెలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేదలకు 3 వేల పట్టాలు ఇస్తుంటే..చంద్రబాబు, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్థన్ రెడ్డి కోర్టులో కేసులు వేసి అడ్డుకున్నారని తీవ్ర ఆరోపణలు గుప్పించారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కాటసాని రామిరెడ్డి సీఎం జగన్‌ను రిక్వెస్ట్ చేశారు. ఇళ్ల పట్టాల విసయంలో తనపై జగన్, రామిరెడ్డిలు చేసిన విమర్శలపై బీసీ జనార్థన్ రెడ్డి ఆధారాలతో సహా దిమ్మతిరిగే కౌంటర్ ఇచ్చారు. తాను ఇళ్ల పట్టాలు అడ్డుకోలేదని ఎస్ఆర్‌బీసీ ముంపు ప్రాంతంలో కాకుండా నివాసయోగ్యమైన ప్రాంతాల్లో ఇళ్ల పట్టాలు ఇస్తే అభ్యంతరం లేదని చెప్పానని, కానీ నివాసయోగ్యమైన స్థలాలను 3 కోట్లకు అమ్ముకున్న కాటసాని రామిరెడ్డి ఎస్ఆర్‌బీసీ ముంపు ప్రాంతంలో ఇచ్చేందుకు సిద్ధమయ్యాడు కాబట్టే తాను కోర్టులో కేసులు వేసానని చెప్పారు. హైకోర్టు కూడా తన పిటిషన్‌పై స్టే ఇస్తే అధికారంలోకి ఉన్నది మీ పార్టీ, మీ ప్రభుత్వమే కదా ఎందుకు కౌంటర్ వేయలేకపోయారని బీసీ జనార్ధన్‌రెడ్డి నిలదీశారు. అధికారంలో ఉంది మీ ప్రభుత్వమే కదా%ßా%ముఖ్యమంత్రిని ఒప్పించి నిధులు తీసుకువచ్చి జగనన్న కాలనీలు ఎందుకు కట్టించలేకపోయావని కాటసాని రామిరెడ్డిని ఆయన ప్రశ్నించారు. కాటపాని రామిరెడ్డి చేతకానితనం, అసమర్థత వల్ల బనగానపల్లెలో పేదలకు ఇళ్ల పట్టాలు దూరమయ్యాయని స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ఇక బనగానపల్లెలో విస్తరించిన నాపరాయి పరిశ్రమ రాయల్టీని తగ్గిస్తామని, బందార్లపల్లె చెక్‌పోస్ట్ ను ఎత్తివేస్తామని జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు ఏమయ్యాయని బీసీ జనార్ధన్ రెడ్డి నిలదీశారు. ఎస్ఆర్‌బీసీలో నీళ్లు పారుతున్నా దద్దనాలకు నీళ్లు లిఫ్ట్ చేయకుండా.. దద్దనాల ప్రాజెక్టును ఎండబెట్టిన ఘనత మీ అసమర్థ ప్రభుత్వానిదే అంటూ జగన్, రామిరెడ్డిలకు చురకలు అంటించారు. బనగానపల్లెకు టీడీపీ హయాంలో మంజూరైన రింగ్ రోడ్డును ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. హంగూ ఆర్భాటంగా ప్రారంభించిన 100 పడకల ఆసుపత్రిలో కేవలం 15 మంది వైద్యులు తప్పితే హార్ట్ ఎటాక్ వస్తే సరైన వైద్యులు, ఎక్విప్‌మెంట్ లేదని, వివిధ విభాగాలకు సంబంధించిన స్పెషలిస్ట్ డాక్టర్లు లేరని, ఎన్నికల కోడ్ వస్తుందని హడావుడిగా ప్రారంభించారని విమర్శించారు. బనగానపల్లెలో టీడీపీ అభ్యర్థి ధనవంతుడు%ßా%కాటసాని రామిరెడ్డి పేదవాడు అంటూ జగన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీసీ జనార్ధన్ రెడ్డి తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. నేను ధనవంతుడినే కానీ నాకంటే పెద్ద ధనవంతులు మీరే కదా జగనన్న అంటూ అదిరిపోయే సెటైర్లు వేశారు. బనగానపల్లెలో ఒక కొట్టంలో కుటుంబంతో ఉండడానికి సరిపోక, కర్నూలులో ఇంకో కొట్టంలో ఉంటున్న నిరుపేద కాటసాని రామిరెడ్డికి జగనన్న కాలనీలో ఓ డ్యూప్లెక్స్ కట్టివ్వండి జగనన్నా అంటూ బీసీ జనార్ధన్ రెడ్డి అదిరిపోయే పంచ్‌లు వేసారు.

## ఇండిపెండెంట్‌గా బరిలోకి జలీల్ ఖాన్..!

- బెజవాడ పశ్చిమలో ఆసక్తికర పరిణామాలు

**అమరావతి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

ఆంధ్రప్రదేశ్‌లో టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు కొన్ని అసెంబ్లీ స్థానాల్లో ఆయా పార్టీల మధ్య చిచ్చు పెడుతోంది.. ఆయా సీట్లను ఆశిస్తున్న నేతలకు చివరి నిమిషంలో సీటు లేదనే సమాచారం ఇవ్వడం ఒకవైపు అయితే.. ఆ స్థానం ఫలానా పార్టీకి కేటాయిస్తారనే ప్రచారంతో కూడా నేతల్లో ఆందోళన మొదలైంది.. ఈ దశలో బెజవాడ పశ్చిమ నియోజకవర్గంలో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి.. పశ్చిమ సీటులో ఇప్పుడు కూటమిలో చిచ్చు పెడుతోంది.. ఇండిపెండెంట్ గా పోటీ చేసే ఆలోచనలో మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ ఉన్నారని ఆయన అనుచరులు చెబుతున్నారు.. బెజవాడ పశ్చిమ నుంచి టీడీపీ నుంచి పోటీ చేసేందుకు ప్రయత్నాలు చేశారు బుద్ధా వెంకన్న, జలీల్ ఖాన్.. అయితే, సీటు జనసేనకు ఇస్తామని అధిష్టానం చెప్పటంతో కాస్త వెనక్కి తగ్గారు నేతలు.. తాజాగా సీటు జనసేనకు కాకుండా బీజేపీకి ఇస్తారని ప్రచారం జరుగుతోంది.. దీంతో జనసేన నేత పోతిన మహేష్ వర్గం ఆందోళనలకు దిగింది.. మరోవైపు.. కార్యకర్తల ఒత్తిడి మేరకు ఇండిపెండెంట్ గా పోటీ చేయాలని జలీల్ ఖాన్ భావిస్తున్నట్టుగా తెలుస్తోంది.. కార్యకర్తలతో ఈ రోజు సమావేశమైన ఆయన.. ఈ భేటీలో కార్యకర్తల నుంచి ఒత్తిడి రావడంతో.. ఇండిపెండెంట్‌గా పోటీ చేసే ఆలోచనలు ఉన్నారని ప్రచారం సాగుతోంది.

## నాని ప్రజలతో ప్రభుత్వ స్థలాలలో ఏరోజు పాకలు వేయించలేదు

**అమరావతి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

దొంగపట్టా ఇచ్చిన దొంగ, మోసగాడు%ßా%..దగాకోరు..కొల్లు రవీంద్ర అని ధ్వజమెత్తారు పేర్ని నాని. పేర్ని నాని బతికి ఉన్నంత కాలం పేదొడు దర్జాగా, ధైర్యంగా బ్రతుకుతారు%ßా%అలానే బ్రతికిస్తానని పేర్నినాని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని) విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గడచిన రెండు రోజులుగా కొల్లు రవీంద్ర ఓటమి భయంతో అధికారులను బెదిరిస్తూ అవాకులు చవాకులు పెలుతున్నరు అని ఘాటుగా వ్యాఖ్యానించారు పేర్ని నాని. బలరాంపేట వడ్డెర బస్తీలో పార్కు స్థలం కమ్యూనిటీ హాల్ ఇచ్చి రోజువారి కూలి చేసుకునే మా వడ్డెర సోదరులను మోసం చేశావని, అధికారం లో ఉన్న లేకపోయినా పేర్ని నాని, పేర్ని కృష్ణ మూర్తి పేద, మధ్యతగతి ప్రజల పక్షాన నిలిచిన వ్యక్తులు అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా..'నాని ప్రజలతో ప్రభుత్వ స్థలాలలో ఏరోజు పాకలు వేయించలేదు. ఆర్థికంగా పేదరికం లో ఉండి రోడ్ పక్కన ఉన్న వారికి పక్క ఇల్లు నిర్మాణం కోసం స్థలాలు కేటాయించినది పేర్ని నాని. రాజకీయ నాయకుల దయతో బ్రతకలా? ఓట్లు కోసం నిచ రాజకీయం కు తెరలేపారు.. పదవి పోతున్న పది రోజుల్లో విలేఖర్లకు కొల్లు రవీంద్ర ఇంటి పట్టాలు ఇచ్చారు ఎటువంటి సర్వే నుంబర్లు లేకుండా. విలేఖర్లకు ఇచ్చిన స్థలాల రికార్డులు ఎందుకు మాయం చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలి. రాజుపేట చెందిన మీ కార్యకర్తలు హయత్ ఖాన్ కు ఇచిన్నవి దొంగ పట్టాలు.పేదొడికి పేర్ని నాని ఇచిన్నవి కావు. చిలకలపూడి పాండు రంగ పాఠశాల దగ్గర ఒకే ఇంటికి నాలుగు ఇంటి పట్టాలు ఇచ్చిన ఘనుడివి నువ్వు కొల్లు రవీంద్ర. 1977-78 తుఫాన్ లో నష్ట పోయినా గిరిపురం మత్యకారులకు ఒక్కరి కైన కొల్లు మంత్రిగా ఉన్న సమయం లో ఇంటి పట్ట ఇచ్చిన పాపాన పోలేదు. మచిలీపట్నం పేద మధ్య తరగతి ప్రజలు ఉన్న ప్రాంతం లో రోడ్లు,తాగునీటి సదుపాయం చేసింది పేర్ని నాని. గుమటాల చెరువు లో ప్రజల దగ్గర డబ్బులు తీసుకుని ఇల్లు నిర్మించారు వారికి పట్టాలు ఇవ్వలేదు ఇవ్వగలవా ?? రేపు రాన్నున ఎన్నికలలో 2024 జగన్ మళ్ళీ ముఖ్యమంత్రి అవుతారు.నా కుమారుడు పేర్ని కిట్టు యం. ఎల్. ఏ అవటం ఖాయం అదే గుమ్మటల చెరువు లో ఇల్లు వేసుకున్న ప్రజలకు నా కుమారుడు పట్టాలు ఇస్తాడు మీరు చూస్తూ ఉండండి.. రానున్న రోజులలో ప్రజలే నిర్ణయిస్తారు కొల్లు రవీంద్ర ఎటువంటి వాడో పేర్ని నాని ఎటువంటి వాడో%ßా%' అని పేర్ని నాని వ్యాఖ్యానించారు.

## ఎలక్టోరల్ బాండ్లను మొదటి నుంచి వ్యతిరేకించాం

**హైదరాబాద్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

ఎలక్టోరల్ బాండ్లను మొదటి నుంచి తాము వ్యతిరేకించినట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కే. నారాయణ తెలిపారు. రాజకీయాలను ధ్వంసం చేసేందుకే ఎలక్టోరల్ బాండ్లను తీసుకొచ్చారని మండిపడ్డారు. ఢిల్లీలో ఆయన మాట్లాడుతూ.. ఎస్బీఐ వ్యవహారశైలి సరిగా లేదు.. ఎస్బీఐ దగ్గర వివరాలు అందించే టెక్నాలజీ లేదా ? అని ప్రశ్నించారు. సమయం లేదు అని దొంగలను కాపాడేందుకే ఎస్బీఐ వివరాలు సరిగా ఇవ్వలేదని విమర్శించారు. ఏ పార్టీకి ఇచ్చారో సమాచారం ఇవ్వలేదని అన్నారు. ఎవరెవరికి, పార్టీలకు ఎంత ఇచ్చారో లెక్క తేలాలని నారాయణ పేర్కొన్నారు. కార్పొరేట్ కంపెనీలు ఇచ్చిన లెక్కలు చెప్పాల్సిందే.. పారదర్శకత ఉండాల్సిందేనని నారాయణ తెలిపారు.దొంగలను, రాజకీయ పార్టీలను కాపాడేందుకు చేసే ప్రయత్నం సరికాదని నారాయణ ఆరోపించారు. లెక్కలు ఇవ్వని అధికారులను విచారణ చేసి జైల్లో వేయాలని పేర్కొన్నారు. అధికారుల వెనుక కేంద్ర పెద్దలున్నారు.. ప్రధాని, కేంద్ర హోంమంత్రి బాధ్యత వహించాలని తెలిపారు. రాజకీయాలను ధ్వంసం చేసేందుకే ఎలక్ట్రోరల్ బాండ్లను తీసుకొచ్చారు.. క్విడ్ ప్రో కో లాభపడిన అందరి వివరాలు బయటకు రావాలని ఆయన కోరారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు.. ఎస్‌బీఐ అందజేసిన ఎలక్టోరల్ బాండ్ల వివరాలను ఈసీ తన వెబ్‌సైట్‌లో ఉంచింది. అయితే, ఆ వివరాల్లో ఎన్నికల బాండ్లను కొనుగోలు చేసిన కొన్ని సంస్థలపై గతంలో సీబీఐ, ఈడీ లాంటి కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేశాయనే అంశం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. డేటా ప్రకారం, రాజకీయ పార్టీలకు అత్యధికంగా విరాళం ఇచ్చిన మొదటి 30 కంపెనీల్లో 15 కంపెనీలకు పైగా ఈడీ, సీబీ, ఆదాయ పన్ను శాఖల నుంచి దర్యాప్తును ఎదుర్కొన్నాయి.

## రాజకీయాలను నేరపూరితం చేయడాన్ని అనుమతించం

- ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

**బలరాంపూర్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

దేశంలో రాజకీయాలను నేరపూరితం చేయకూడదనే సంకల్పంతో ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, అందుకు భరోసా ఇస్తుందని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ శుక్రవారం అన్నారు. యువత భవిష్యత్తుతో ఆడుకునే వారు అందుకు భారీ మూల్యం చెల్లించుకున్నారని ఆయన తెలిపారు. కోయిబ్రాలో ఉన్న మా పటేశ్వరి దేవి స్టేట్ యూనివర్శిటీ భూమి పూజ కార్యక్రమం అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం యోగి మాట్లాడారు. ఈ సందర్భంగా బలరాంపూర్‌లో రూ.1,488.89 కోట్లతో 466, శ్రావస్తిలో రూ.2,60.37 కోట్లతో చేపట్టిన 31 అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. దేవీపటాన్ డివిజన్‌లో మెడికల్ కాలేజీలు, యూనివర్సిటీలు, ఎయిర్‌పోర్టులు వస్తాయని ఎవరూ ఊహించి ఉండరని, ఈరోజు ఇక్కడ 350 పడకలతో ఆస్పత్రిని ప్రారంభించామని, వచ్చే నాటికి బల్‌రాంపూర్ జిల్లాకు కూడా మెడికల్ కాలేజీని అందించబోతున్నామని చెప్పారు. శ్రావస్తికి విమానాశ్రయం వచ్చింది. బలరాంపూర్‌లో విశ్వవిద్యాలయం ఉండాలనే కల కూడా సాకారం అవుతోందన్నారు. ఈ కమిషనరేట్‌లోని నాలుగు జిల్లాల్లో మూడు మెడికల్ కాలేజీలు ఉన్నాయని, వాటిలో రెండు ఇప్పటికే నిర్మించామని, మూడోది నేడు ప్రారంభోత్సవం జరుపుతున్నదని, అంతేకాకుండా నాలుగు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న సరయూనగర్ జాతీయ ప్రాజెక్టును కూడా ప్రధాని మోడీ ప్రారంభించారన్నారు. ప్రధాన మంత్రి మార్గదర్శకత్వంలో అభివద్ధి ఉన్న జిల్లాలుగా మార్చేందుకు కృషి చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రసంగించారు. బలరాంపూర్, శ్రావస్తిలు మా పటేశ్వరిచే ఆశీర్వదించబడుతున్నాయన్నారు. భారతదేశం, నేపాల్ నుంచి భక్తులు ప్రతి సంవత్సరం పెద్ద సంఖ్యలో ఈ ప్రదేశాన్ని సందర్శిస్తారు.1949లో రామజన్మభూమి ఉద్యమం ఈ బల్‌రామ్‌పూర్ నుంచి ప్రారంభమైందని, ఈ రోజు ప్రపంచం మొత్తం అయోధ్యలోని పుణ్యభూమిలో శ్రీరాముడు ప్రత్యక్షమైన మహిమాన్వితమైన క్షణాన్ని చూసిందని, ఇక్కడ చేసిన ప్రతి తీర్మానం ఎప్పుడూ నెరవేరుతుందని సీఎం అన్నారు. ఎప్పటి నుంచో బల్‌రాంపూర్ ప్రాముఖ్యత గురించి మాట్లాడుతూ.. నానా జీ దేశ్‌ముఖ్ ఆధ్యాత్మిక యాత్రకు ఈ భూమి సాక్ష్యాలుగా ఉందని, అటల్‌జీ కూడా ఇక్కడి నుంచే తన రాజకీయ యాత్రను ప్రారంభించారని ఆయన సూచించారు. గతంలో దేవీ పటాన్ డివిజన్‌లో రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయని, గోండా నుంచి దేవీ పటాన్ ఆలయానికి చేరుకోవడానికి 4 గంటల సమయం పట్టేదని, ఇప్పుడు ఈ దూరాన్ని కేవలం 45 నిమిషాల్లోనే అధిగమించవచ్చని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్దేశాలు స్పష్టంగా ఉంటేనే అభివృద్ధి ఊపందుకుంటుందని, ప్రభుత్వం అందించే సౌకర్యాలు వివక్ష లేకుండా పేదలకు అందుతాయని పేర్కొన్నారు. 2017లో వచ్చిన వరదలను గుర్తు చేస్తూ.. ఆ సమయంలో శ్రావస్తి, బల్‌రాంపూర్ జిల్లాలు రెండూ జలదిగ్బంధంలో చిక్కుకున్నాయని, వరద సమస్యకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారాన్ని కనుగొందని ముఖ్యమంత్రి సూచించారు. నదిలో పూడిక తీయడం జరిగిందని, ఫలితంగా 2017 నుంచి ఇక్కడి జిల్లా కేంద్రానికి వరద నీరు చేరలేదన్నారు. ప్రజల కోసం హోలీ కానుకలతో వచ్చానని, ఇది రాబోయే తరాలకు ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఇక్కడి యూనివర్శిటీలో సంప్రదాయ కోర్సులతో పాటు ఉపాధి ఆధారిత కార్యక్రమాలు కూడా నిర్వహిస్తామని ఆయన తెలియజేశారు. పిల్లలను సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దేందుకు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. అభివృద్ధి ఒక్క ఢిల్లీకే పరిమితం కాదని, ప్రతి పల్లెకు చేరుతుందని ఆయన అన్నారు.

## బీహార్ మాజీ మంత్రి తేజ్ ప్రతాప్ యాదవ్‌కు అస్వస్థత

**బీహార్, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

బీహార్ మాజీ మంత్రి, రాష్ట్రీయ జనతాదళ్ నాయకుడు తేజ్ ప్రతాప్ యాదవ్ ఛాతీ నొప్పితో బాధపడుతూ శుక్రవారం ఆసుపత్రిలో చేరారు. రాష్ట్రీయ జనతాదళ్ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ కుమారుడు తేజ్ ప్రతాప్ పాట్నాలో రాజేంద్ర నగర్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేరారు. గురువారం తేజ్ ప్రతాప్ బక్సర్ ప్రాంతంలో పబ్లిక్ లైబ్రరీని ప్రారంభించేందుకు వచ్చారు. గతంలో బీహార్‌లో జరిగిన మహాఘటబంధన్ ప్రభుత్వంలో తేజ్ ప్రతాప్ యాదవ్ పర్యావరణ మంత్రిగా ఉన్నారు. ఆయన మరో టర్మ్‌లో ఆరోగ్య శాఖ పోర్ట్‌ఫోలియోను కూడా నిర్వహించారు. ఆయనకు వైద్యులు చికిత్స చేస్తున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆర్జేడీ నేతలు కోరుకుంటున్నారు.

## ఎలక్టోరల్ బాండ్లతో గతంలో కంటే మెరుగైన వ్యవస్థ

- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్



**న్యూఢిల్లీ, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

ఎలక్టోరల్ బాండ్లపై దేశంలో ప్రస్తుతం పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఈ విషయంలో సుప్రీంకోర్టు కఠినమైన తీర్పును ఇచ్చిన సంగతి తెలిసిందే. అన్ని జాబితాలను బహిరంగపరచాలని ఆదేశించింది. కోర్టు ఆదేశాల తర్వాత, ఎన్నికల విరాళాలు ఇచ్చే కంపెనీల జాబితా, స్వీకరించే పార్టీల విరాళాల జాబితాను ఎన్నికల సంఘం బహిరంగపరిచింది. ఇన్ని చర్చల మధ్య ఇప్పుడు దీనిపై ప్రభుత్వం నుంచి పెద్ద ప్రకటన వచ్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ దీని గురించి మాట్లాడుత.. గతంలో కంటే మెరుగైన వ్యవస్థ అని పేర్కొన్నారు. ఇండియా టుడే కాంక్లేవ్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను అడిగినప్పుడు, ఎలక్టోరల్ బాండ్ పరిపూర్ణంగా ఉండకపోవచ్చని, అయితే ఇది మునుపటి వ్యవస్థ కంటే మెరుగైనదని అన్నారు. ఇంతకు ముందు ఉన్న వ్యవస్థ ఇంతకంటే గొప్పది కాదు. ఇది మునుపటి వ్యవస్థ కంటే మెరుగ్గా ఉన్నప్పటికీ. కనీసం పార్టీ ఖాతా నుంచి డబ్బులు వస్తున్నాయని, వాటి డేటా అందుబాటులో ఉందన్నారు.ఇప్పుడు ప్రతి పార్టీకి చేరుతున్న డబ్బు తెల్లగా ఉందని ఆర్థిక మంత్రి అన్నారు. మెరుగైన సిస్టమ్ వచ్చే వరకు, మేము ఇప్పటికే నవీకరించబడిన సిస్టమ్‌లో పని చేస్తున్నామన్నారు. ఒక విధంగా ఎలక్టోరల్ బాండ్ సిస్టమ్ బాగోలేదని ఒప్పుకున్నారు. ఇది కాకుండా, ఇప్పుడు మన ప్రయత్నాలు మెరుగైన అభివృద్ధిని తీసుకురావాలని నిర్మల అన్నారు. పారదర్శకత ఉండాలని, ఇది మునుపటి వ్యవస్థ కంటే మెరుగ్గా ఉందన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. ఎలక్టోరల్ బాండ్ కేసు ఇంకా కోర్టులో నడుస్తోందన్నారు. ఎస్‌బీఐ డేటాను సమర్పించిందని ఆమె తెలిపారు. ఈ వ్యవస్థ మంచిది కాదు, కానీ పరిపూర్ణ వ్యవస్థ వచ్చే వరకు, ఇది మునుపటి వ్యవస్థ కంటే మెరుగైనదన్నారు. కోర్టు నిర్ణయానికి వ్యతిరేకంగా నేను ఏమీ అనడం లేదని సీతారామన్ అన్నారు. పార్టీకి నగదు రూపంలో విరాళాలు ఇచ్చే బదులు కనీసం అకౌంట్ ద్వారా అయినా డబ్బు వస్తే మంచిదని, దాని గురించిన సమాచారం అయినా మిగిలిపోతుందని చూపించే ప్రయత్నం మాత్రమేనని కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థపై నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థ మంచి వేగంతో అభివృద్ధి చెందుతోందని అన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఎక్కడ ఒత్తిడి ఉంది. అయితే భారత్ వృద్ధి బాగానే కనిపిస్తోంది. పెద్ద సంఖ్యలో విదేశీ ఇన్వెస్టర్లు భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. కాన్క్లేవ్ మొదటి రోజు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో చర్చతో ఇది ప్రారంభమైంది. 2030 నాటికి భారతదేశాన్ని 7 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చేందుకు తీసుకుంటున్న చర్యలు, ప్రయత్నాల గురించి ఆర్థిక మంత్రి వివరణాత్మక సమాచారాన్ని ఇచ్చారు. మరోవైపు ఎలక్టోరల్ బాండ్లపై కూడా నిర్మలా సీతారామన్ చర్చించారు.

# హంతకులకు అండగా జగనన్న

- ఐదేళ్లయినా చిన్నాన్న హంతకులను పట్టుకోలేదు
- అధికారంలో ఉన్నా పట్టించుకోని జగన్
- సునీత కటుంబానికి అండగా ఉంటామన్న షర్మిల
- తనపై అసత్య ప్రచారాలు ఆపాలని సునీత డిమాండ్

**కడప, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

అన్నా అని పిలిపించుకున్నవారే హంతకులకు రక్షణ కల్పిస్తున్నారని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. చిన్నాన్న వైఎస్ వివేకానందరెడ్డి మరణంతో ఎక్కువగా నష్టపోయింది చిన్నమ్మ సౌభాగ్యమ్మ, ఆయన కుమార్తె సునీతాయేనని చెప్పారు. మాజీ మంత్రి వివేకా ఐదో వర్ధంతి సందర్భంగా కడపలో నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా సీఎం జగన్‌పై షర్మిల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఆయన ఇంతలా దిగజారిపోతారని అనుకోలేదని వ్యాఖ్యానించారు. హంతకులు ఎవరో కాదు.. బంధువులే అని సాక్ష్యాలు వేలెత్తి చూపుతున్నాయి. బాధితులకు భరోసా ఇవ్వాలన్న ఆలోచన లేకపోగా ఆరోపణలు చేస్తారా?ఇవాళ్టి వరకు హత్య చేసిన, చేయించిన వాళ్లకు శిక్ష పడలేదు. చివరిక్షణం వరకు చిన్నాన్న వైకాపా కోసమే పనిచేశారు. సాక్షిలో పైన వైఎస్ ఫొటో.. కింద ఆయన తమ్ముడి వ్యక్తిత్వ హననం. జగనన్నా.. అద్దం ముందు నిల్చొని మిమ్మల్ని మీరు ప్రశ్నించుకోండి. మీ మనస్సాక్షి ఏం చెబుతుందో వినండి. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి తన తోబుట్టువుల కోసం ఏం చేశారో మీకు తెలియదా?ఆయన వారసుడిగా మీరేం చేశారు? అని షర్మిల నిలదీశారు. సునీతకు అండగా ఉంటానని,



ఆమె పోరాటానికి మద్దతుగా నిలుస్తానని హామీ ఇచ్చారు. ఆమెకు న్యాయం జరగడంతో పాటు వివేకా హంతకులను పట్టుకోవాల్సి ఉందన్నారు. ఇదిలావుంటే వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితులకు శిక్షపడాలని పోరాడుతున్న తనపై నింద మోపుతారా అని ఆయన కుమార్తె సునీతా నర్రెడ్డి ప్రశ్నించారు. హత్యతో తన కుటుంబానికి సంబంధముంటే ఎందుకు అరెస్ట్ చేయలేదని నిలదీశారు. వివేకా ఐదో వర్ధంతి సందర్భంగా కడపలో నిర్వహించిన స్మారక సభలో ఆమె మాట్లాడారు. వివేకానందరెడ్డి జీవితాంతం వైఎస్ఆర్ కోసమే పనిచేశారని చెప్పారు. ఉమ్మడి కుటుంబానికి ఎంతో ప్రాధాన్యం ఇచ్చేవారన్నారు. ఫ్యాక్షన్, హింసను తగ్గించాలని నిత్యం ఆలోచించేవారని చెప్పారు. వివేకానందరెడ్డి మనకి దూరమై ఐదేళ్లయింది. ఆయనకు అంత కీడు ఎలా తలపెట్టారని ఆలోచిస్తున్నప్పుడే జగనన్న సీఎం అయ్యారు. ప్రజలందరికీ న్యాయం చేస్తానని ఆయన ప్రమాణస్వీకారం చేశారు. అది చూసి మనమంతా గర్వపడ్డాం. జగనన్నను ఒక ప్రశ్న అడుగుతున్నా.. అంతఃకరణశుద్ధిగా అంటే అర్థం తెలుసా? వివేకాను చంపిన వారికి, చంపించిన వారికి శిక్ష పడేలా చేయాల్సిన బాధ్యత మీకు ఉంది. ఇప్పటివరకూ హంతకులకు శిక్షపడేలా ఎందుకు చేయలేదు? మీ ప్రమాణాన్ని ఎందుకు నిలబెట్టుకోలేదు.? మేం ఈ నేరం చేశామని చెప్పడం మీకు ఎబ్బెట్టుగా లేదా? ప్రభుత్వంలో ఉండి.. మాపై ఆరోపణలు చేయడమేంటి? హంతకులను పట్టిస్తే రూ.5 లక్షలు ఇస్తామని సీబీఐ ప్రకటించింది. జగనన్నా.. మమ్మల్ని పట్టించి ఆ బహుమతి అందుకోండి అంటూ విమర్శలు గుప్పించారు. పదేపదే మాపై ఆరోపణలు చేయడానికి మీకు సిగ్గుగా లేదా? సాక్షి పత్రికలో మాపై నిందలు వేస్తూ వార్తలు రాస్తున్నారు. సాక్షి ఛైర్‌పర్సన్ భారతికి ఓ విన్నపం.. మీ వద్ద ఆధారాలుంటే సీబీఐకి ఇవ్వండి. ఆధారాలు ఉండీ పోలీసులకు ఇవ్వకపోవడం నేరం. అన్నం పెట్టిన చేతిని నరకడం.. వ్యక్తిత్వం మీద బురద జల్లడం దారుణం. మాపై నిందలు వేసినా.. సీతాదేవిలా నిర్దోషిత్వం నిరూపించుకుంటాం. మీ కోసం నిరంతరం పని చేసిన వివేకాను మర్చిపోయారా? తండ్రిపోయిన బాధలో తల్లడిల్లుతున్న కుమార్తె ఒకవైపు ఉన్నారు.. చంపినవాళ్లు, చంపించినవాళ్లు, వాళ్లను కాపాడుతున్న వాళ్లు మరోవైపు ఉన్నారు. ప్రజలారా.. మీరు ఎటువైపు ఉంటారు? మీకు స్పందించే అవకాశం వచ్చింది.. స్పందించండి. వైకాపా పునాదులు వివేకా, కోడికత్తి శ్రీను రక్తంలో మునిగి ఉన్నాయి. ఆ పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మీ భవిష్యత్ కోసం బయటకు రండి. రాకపోతే ఆ పాపం మీకు చుట్టుకుంటుందని సునీత వ్యాఖ్యానించారు.

# తమది ప్రజాప్రభుత్వం.. గడీల పాలన కాదు

- ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేస్తున్నాం
- సంక్షేమంతో వందరోజుల్లోనే ప్రజల మన్నన పొందాం
- సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో కృషిచేస్తోందని సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే మహాలక్ష్మితో మొదలు ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే కీలకమైన రెండు హామీలను అమలు పరిచిందన్నారు. మొదటిది మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, లగ్జరీ బస్సుల్లో తెలంగాణ మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని డిసెంబర్ 9 నుంచి ప్రారంభించింది. దీనికి అనూహ్య స్పందన వచ్చింది. ఎక్కువ మంది ఆర్టీసీ బస్సులోనే ప్రయాణం చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపు 30 కోట్ల మంది వరకు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకున్నారని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయని మంత్రి అన్నారు. అదే రోజు ఆరోగ్యశ్రీ పరిధిని పది లక్షల వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. . దీన్ని కూడా ప్రజలు విస్తృతంగా వినియోగించుకుంటున్నారు. ఈ రెండు పథకాలు అర్హుల డేటా అవసరం లేకుండా అమలు చేయతగిన పథకాలు అందుకే అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లోనే అమలు చేశామని అన్నారు. కానీ మిగతా పథకాలు అమలు చేయడానికి లబ్దిదారుల డేటా కచ్చితంగా అవసరం. దీన్ని గ్రహించిన ప్రభుత్వం ప్రజాపాలన పేరుతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అమల్లోకి గృహజ్యోతి 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయాలంటే కచ్చితంగా డేటా అవసరమని గ్రహించి ప్రజాపాలన దరఖాస్తు పక్రియ చేపట్టినట్లు మంత్రి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ,గ్రామాన వార్డు వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి దరఖాస్తులను తీసుకుంది. వీటిని యుద్ధప్రాతిపదికన స్క్రూట్నీ చేసి లబ్దిదారుల ఎంపిక మొదలు పెట్టాం. గృహజ్యోతి పథకంతోపాటు ఐదువందలకే సిలిండర్ పథకాలను అమల్లోకి తీసుకొచ్చామని అన్నారు. ఈ మధ్య కాలంలోనే ఖమ్మంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించామన్నారు. దీని కోసం లబ్దిదారుల ఎంపిక పక్రియ ప్రారంభమైంది. వీటితోపాటు మహిళలకు 2వేల ఐదు వంద రూపాయల నగదు బదిలీ, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు, రైతులకు 15వేల పెట్టుబడి సాయం, వ్యవసాయ కూలీలకు 12వేల నగదు సాయం పథకాలు అమలులోకి తీసుకురావాల్సి ఉందని అన్నారు. అందుకోసం కసరత్తు సాగుతందని మంత్రి అన్నారు. ఎన్నికల హామీల్లో ముఖ్యమైన ఉద్యోగాల భర్తీ కూడా రేవంత్ సర్కారు చేపట్టిందని మంత్రి అన్నారు. మెగా డిఎస్సీతో పాటు, గ్రూప్ పరీక్షల నోటిఫికేషన్ విడుదలయ్యిందన్నారు. టీఎస్‌పీఎస్సీ ని ప్రక్షాళన చేసి కొత్త ఛైర్మన్‌గా మహేందర్ రెడ్డిని నియమించాక పనులు సాఫీగా సాగుతున్నాయని చెప్పారు. పాత గ్రూప్ 1 నోటిఫికేషన్ రద్దు చేసి 563 పోస్టులతో కొత్త నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతోపాటు 11 వేలకుపైగా ఉద్యోగాలతో డీఎస్సీ నోటిఫికేషన్ కూడా వేసింది. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు వచ్చి జాయినింగ్ ఆర్డర్స్ కోసం ఎదురు చూస్తున్న వారికి పత్రాలు అందించి వారికి ట్రైనింగ్ ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యుత్, ఆర్థిక, జనలవనరుల విభాగాల్లో ఉన్న వాస్తవ పరిస్థితులు తెలియజేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాలు విడుదల చేసి, వాస్తవ పరిస్తితులను ప్రజలకు వివరించామని అన్నారు. అసెంబ్లీలో కూడా చర్చకు పెట్టింది. గత ప్రభుత్వం చేపట్టిన అనాలోచిత విధానాలతో తెలంగాణ రాష్ట్రం చాలా నష్టపోయిందని చెప్పుకొచ్చింది. మేడిగడ్డ విషయంలో జరిగిన విధ్వంసాన్ని ప్రపంచానికి తెలియజేసాం. కేంద్రం, గవర్నర్‌తో ఎలాంటి ఘర్షణపూరిత వాతావరణ లేకుండా ప్రభుత్వం స్నేహపూరకంగానే నడుచు కుంటోందని చెప్పారు. గవర్నర్‌తో కలిసి వివిధ కార్యక్రమాల్లో సిఎం రేవంత్ పాల్గొన్నారు. అందుకే రేవంత్ కూడా వచ్చే లోక్‌సభ ఎన్నికలను తమ పాలనకు రిఫరెండమ్‌గా చెప్పుకుంటున్నారు. ఇప్పటికే కొన్ని చోట్ల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్... ఎక్కువ సీట్లు గెలుచుకునే దిశగా దూసుకెళ్తోంది. చాలా మంది బీఆర్ఎస్, బీజేపీ లీడర్లు కూడా కాంగ్రెస్‌వైపు చూస్తున్నారు. తమపార్టీతో కలిసి నడిచేందుకు సిద్ధమవుతు న్నారని అన్నారు. ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తామని అన్నారు. ముమ్మందు ప్రజాసంక్షేమానికి అనేక కార్యక్రమాలను చేపడతామని పొంగులేటి చెప్పారు. తమది ప్రజాప్రభుత్వమని, గడీల ప్రభుత్వం కాదన్నారు.

# ప్రతిపక్షాలను వేధించడమే కాంగ్రెస్ లక్ష్యం

- ఎమ్మెల్యే తమ్ముడిపై అక్రమ కేసుల బనాయింపు
- మీడియా సమావేశంలో హరీష్ రావు ఆగ్రహం

**సంగారెడ్డి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

ప్రజలకు సేవ చేయడం కంటే ప్రతిపక్షాలను వేధించడమే పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టుకుందని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆ పార్టీలో చేరకుంటే అక్రమంగా కేసులు పెడుతున్నారని ఆరోపించారు. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పటాన్‌చెరు మండలం లక్డారంలో మైనింగ్‌కు అనుమతులు ముగిసినా పనులు చేస్తున్నారంటూ ఎమ్మెల్యే సోదరుడు మధుసూదన్‌రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. దీనిపై హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనని గాలికి వదిలేసింది. అక్రమ కేసులు పెట్టి మా ఎమ్మెల్యేలను గుంజుకునే ప్రయత్నం చేస్తోంది. వందల మంది పోలీసులు వెళ్లి వేకువజామున 3 గంటలకు అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చింది? ఎఫ్ఐఆర్ కాపీ ఇవ్వకుండా ఎలా అరెస్ట్ చేస్తారు?అధికారం ఎవరికీ శాశ్వతం కాదనే విషయాన్ని పోలీసులు గుర్తు పెట్టుకోవాలి. ఏదో ఒకవిధంగా జైలుకు పంపాలని చూస్తున్నారు. బెదిరించి లొంగదీసుకుని కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవాలనుకుంటున్నారు. అధికార పార్టీ నేతలకు అక్కడ క్రషర్లు ఉన్నాయి. వాటికి అనుమతులు లేకపోయినా నడుస్తున్నాయి. భారాస నేతలను టా÷-గ్గం÷ట్ చేస్తున్నారు. మంత్రి ఆదేశాలతో మేం దాడులు చేస్తున్నామని స్వయంగా ఆర్డీవో చెప్పారు. ఈ విషయంలో న్యాయపోరాటం చేస్తాం. ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్‌కు శిక్ష వేస్తాం అని హరీశ్‌రావు అన్నారు. అరెస్టు చేసేటప్పుడు ప్రొసిజర్ ఉంటుందని.. ప్రజాస్వామ్య రహితంగా అరెస్టు చేయటం ఘోరమన్నారు. పదేళ్లలో ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడలేదన్నారు. బెయిలబుల్ అఫెనెన్స్ ఉన్నా ఏదో విధంగా క్యారెక్టర్ డామేజ్ చేసి లొంగ తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా మంత్రి రాజనర్సింహ ఆదేశాలతోనే అధికారులు ఈ చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. మూడునెలల కాల వ్యవధిలో మూడవ కేసు పెట్టారన్నారు. ప్రజా సమస్యలను గాలికి వదిలేసి.. ప్రతిపక్షాలపై గోబెల్స్ ప్రచారం చేస్తూ.. బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అన్ని అనుమతులు ఉన్నా వేధించే కార్యక్రమం చేయటం తప్పు అని.. న్యాయస్థానానికి వెళతామని.. న్యాయపోరాటం చేస్తామని హరీష్‌రావు వెల్లడించారు.

## పార్టీకి గుడ్‌బై చెప్పిన కావలి మాజీ ఎమ్మెల్యే

**అమరావతి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

ఎన్నికల తరుణంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి మరో షాక్ తగిలినట్టు అయ్యింది.. నెల్లూరు జిల్లా కావలి అసెంబ్లీ నియోజకవర్గానిక చెందిన సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి.. వైసీపీకి గుడ్‌బై చెప్పారు.. పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి, వైసీపీ రాజకీయ సలహా కమిటీ సభ్యుడి పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్టు ప్రకటించారు వేణుగోపాల్ రెడ్డి.. పది సంవత్సరాలు వైసీపీలో ఉంటే కార్యకర్త కన్నా హీనంగా చూశారని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు.. కావలి, ఉదయగిరిలో వైసీపీ అభ్యర్థుల గెలుపుకోసం గతంలో శక్తివంచన లేకుండా పనిచేశా.. కానీ, ఆ తర్వాత గెలిచిన ఎమ్మెల్యేలు మాకు దూరం అయ్యారని తెలిపారు. ఇక, నన్ను పార్టీ పట్టించుకోవడం లేదు.. కార్యకర్త కంటే హీనంగా చూశారు.. దీంతో, ఆత్మాభిమానం చంపుకుని ఉండలేకే వైసీపీ రాజీనామా చేసినట్టు వెల్లడించారు. అంతేకాదు.. తనకు అన్ని పార్టీల నుంచి ఆహ్వానాలు అందుతున్నాయి.. అయితే, ఏ పార్టీలో చేరేది త్వరలోనే ప్రకటిస్తాను అన్నారు మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్ రెడ్డి.

# నిబంధనలకు లోబడే క్రషర్లు

- కావాలనే కేసు పెట్టారు
- ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆవేదన

**సంగారెడ్డి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

సంతోష్ సాండ్ అండ్ గ్రానైట్స్‌ను నిబంధనలకు విరుద్ధంగా నడిపారనే కారణంతో తమ్ముడు మధుసూదన్‌రెడ్డి అరెస్ట్‌పై పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పందించారు. శుక్రవారం మాజీ మంత్రి హరీష్‌రావుతో కలిసి మహిపాల్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ్ముడి అరెస్ట్ పట్ల తీవ్ర భావోద్వేగానికి గురవుతూ ఎమ్మెల్యే కన్నీరుపెట్టుకున్నారు. రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో లక్డారం క్వారీ అనుమతులు తీసుకున్నామని.. క్వారీని గతంలోనే లీజుకు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత నాలుగేళ్లుగా తమ సోదరుడు మధుసూదన్ రెడ్డి చూస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి మూడు నెలలు గడవక ముందే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఇబ్బందులకు గురిచేయటం జరుగుతుందని మండిపడ్డారు. తాము తప్పు చేస్తే పెనాల్టీ వేయాలని.. నోటీసు ఇవ్వాలని.. అంతేకాని దొంగలు లెక్క తెల్లవారుజామున 3 గంటలకు మధుసూదన్ రెడ్డిని అరెస్టు చేయటం చట్ట విరుద్ధమన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై జరుగుతున్న వేధింపులకు ఇది ప్రత్యక్ష నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా మూడుసార్లు ప్రజా ఆశీస్సులతో గెలిచానని.. తాను తప్పు చేస్తే ప్రజలు బండకేసి కొట్టేటోళ్లని చెప్పుకొచ్చారు. అన్ని పర్మిషన్లతో క్రషర్ నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. గతంలో ప్రభుత్వం హయాంలో లేని సమస్య ఇప్పుడు ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వ బెదిరింపులకు భయపడేది లేదని మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు.

# మున్సిపల్ కార్మికులపై కేసులు ఎత్తివేత..

- ఏపీ హోంశాఖ ఉత్తర్వులు జారీ

**అమరావతి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

సమ్మె సమయంలో మున్సిపల్ కార్మికులపై నమోదైన పోలీసు కేసులను ఉపసంహరించుకుంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది ఏపీ హోంశాఖ.. సమ్మె సందర్భంగా మున్సిపల్ కార్మికులపై నమోదైన 6 కేసులను ఉపసంహరిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.. 2023 డిసెంబరు 26 నుంచి 2024 జనవరి 11 తేదీ వరకూ నిర్వహించిన సమ్మె కాలంలో.. మున్సిపల్ కార్మికులపై ఫిర్యాదు చేశారు మున్సిపల్ అధికారులు.. దీంతో, వారిపై కేసులు పెట్టారు పోలీసులు.. కానీ, ఆ సమయంలో మున్సిపల్ అధికారుల చేసిన ఫిర్యాదుల్ని వెనక్కు తీసుకుంటున్నట్టు ఉత్తర్వుల్లో వెల్లడించారు. ఈమేరకు డీజీపీకీ పురపాలకశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై. శ్రీలక్ష్మి లేఖ రాశారు.. మున్సిపల్ కార్మికుల సమ్మె సమయంలో ఏలూరు, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, నరసరావుపేట, కడపలో నమోదైన కేసులను ఉపసంహరిస్తున్నట్టు ఆంధ్రప్రదేశ్ హోంశాఖ స్పష్టం చేసింది. కాగా, ఏపీలో మున్సిపల్ కార్మికులు సమ్మెకు దిగారు.. పలు డిమాండ్ల సాధన కోసం కదం తొక్కారు.. అయితే, పలు మార్లు చర్చలు జరిపిన రాష్ట్ర ప్రభుత్వం.. చివరకు చర్చలు సఫలం చేసింది.. దీంతో.. సమ్మె విరమణకు కార్మిక సంఘాలు అంగీకరించడంతో.. సమ్మె ముగిసిపోయింది.. ప్రభుత్వ హామీలకు కార్మిక సంఘాలు ఆమోదం తెలిపాయని ఈ సందర్భంగా చర్చల్లో పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ పేర్కొన్న విషయం విదితమే.. 21 వేల వేతనంతో పాటు, ఇతర సదుపాయాలు కల్పిస్తామని, సమ్మె కాలానికి జీతాలు కూడా చెల్లిస్తామని తెలిపారు. వారిపై ఉన్న కేసులు ఎత్తివేస్తామని చర్చల సందర్భంగా వెల్లడించినట్టుగానే.. ఇప్పుడు కేసులను ఉపసంహరించుకుంది ఏపీ సర్కార్.

# పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరుడు అరెస్ట్

- అక్రమ మైనింగ్ వ్యవహారంలో పోలీసుల కేసు

**సంగారెడ్డి, మార్చి15(పీపుల్స్ మోటివేషన్):**

పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి సోదరుడు మధుసూధన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామంలో ఆయన సంతోష్ గ్రానైట్ మైనింగ్ పేరుతో క్రషర్ కంపెనీలు నిర్వహిస్తున్నారు. పరిమితికి మించి గుట్టల్ని తవ్వేస్తున్నారని, అనుమతుల గడువు అయిపోయినా మైనింగ్ చేశారని ఆయనపై ఆరోపణలున్నాయి. దీంతో తాజాగా ఈ అంశంపై తహసీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మధుసూదన్‌పై అక్రమ మైనింగ్, చీటింగ్ సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. క్రషర్లను సీజ్ చేశారు. మధుసూదన్‌కు మద్దతుగా భారాస కార్యకర్తలు పటాన్‌చెరు పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు. ఆయన్ను ఆసుపత్రి తీసుకెళ్తుండగా అడ్డుకున్నారు. వారిని నిలువరించి పోలీసులు మధుసూదన్‌ను సంగారెడ్డికి తరలించారు. ఆసుపత్రిలోనికి వెళ్లేందుకు కార్యకర్తలు యత్నించగా ప్రధాన ద్వారం మూసేశారు. దీంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# మంచి సినిమా అయితే ఆడుతుంది




### సౌత్..నార్త్ తేడా లేదన్న బన్నీ

మేమంతా ఒకటే.. మేము మేము బాగానే ఉంటాం. మీరు కూడా కలిసికట్టుగా ఉండాలని తరచూ స్టార్ హీరోలు ఫ్యాన్స్‌కు హితబోధ చేస్తుంటారు. పరిశ్రమలో హీరోల మధ్య పోటీ ఉన్నా లేకున్నా సోషల్ మీడియాలో ఫాన్స్ మధ్య వార్, లేదా సౌత్ ఇండస్టీ వర్సెస్ బాలీవుడ్ ఇండస్ట్రీ అని ఎప్పుడూ వాదన జరుగుతూనే ఉంటుంది. ఎన్నో సందర్భాల్లో ఈ విషయాలపై హీరోలు కూడా స్పందించారు. కళకు భాష, ప్రాంతాల తేడా ఉండదని చెబుతుంటారు. తాజాగా ఓ షోలో పాల్గొన్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఈ అంశంపై స్పందించారు. ఆరు దశాబ్ధాల బాలీవుడ్ మంచి సినిమాలతో ప్రేక్షకుల్ని అలరించింది. ప్రస్తుతం హిట్ రేట్ తగ్గిందని పరిశ్రమను విమర్శించడం సరికాదు. దక్షిణాది, ఉత్తరాది అన్న తేడా లేదు. రెండూ సోదర భావంతో గౌరవించుకుంటున్నాయి. సౌత్ సినిమాల ప్రభావం నార్త్ పై ఉన్నట్లు అక్కడి సినిమాల ప్రభావం కూడా ఇక్కడ ఉంటుంది. అంతే కానీ సౌత్, నార్త్ అని భేదం లేదు. మంచి సినిమా ఏ భాషలో విడుదల చేసినా ఆడుతుందని అల్లు అర్జున్ తెలిపారు. ప్రస్తుతం అల్లు అర్జున్ 'పుష్ప-2' చిత్రంతో బిజీగా ఉన్నారు. వైజాగ్ పరిసర ప్రాంతాల్లో చిత్రీకరణ జరుగుతోంది. సుకుమార్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రష్మిక మందన్నా కథానాయిక. ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రధారులు. ఆగస్టు 15న విడుదల కానుంది.

## హ్యాష్ ట్యాగ్ వాడకంలో ప్రభాస్ రికార్డ్

ప్రభాస్ ఫ్యాన్ ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. బయటే కాదు సోషల్ మీడియాలోనూ ఆయనకున్న క్రేజ్ వేరు. 'బాహుబలి'తో అంతర్జాతీయ స్థాయిలో అభిమానులను సొంతం చేసుకున్న ఆయన తాజాగా ఓ అరుదైన రికార్డు దక్కించుకున్నారు. ట్విట్టర్‌లో గతేడాది ఎక్కువ వాడిన హ్యాష్‌ట్యాగ్స్ జాబితాలో ప్రభాస్ పేరు టాప్ ప్లేస్‌లో ఉంది. సంవత్సరంపాటు మన దేశంలో నెటిజన్లు ఎక్కువగా ఉపయోగించిన హ్యాష్‌ట్యాగ్‌లను ఎక్స్ తాజాగా ప్రకటించింది. 'టాప్ హ్యాష్‌ట్యాగ్స్ ఇన్ ఇండియా' పేరుతో ఈ జాబితాను విడుదల చేసింది. ఇందులో ఎంటర్‌టైన్‌మెంట్ విభాగంలో ప్రభాస్ హ్యాష్‌ట్యాగ్ ఏడో స్థానంలో ఉంది. అలాగే ఆయన నటించిన 'ఆదిపురుష్' తొమ్మిదో ప్లేస్‌లో ఉండటవ విశేషం. ఈ లిస్ట్‌లో ఉన్న ఏకైక హీరో ప్రభాస్ కావడంతో ఆయన ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'శౌర్యాంగ పర్వం' పేరుతో 'సలార్ పార్ట్ 2' రూపొందనుంది. నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తోన్న 'కల్కి 2898 ఏడీ' శరవేగంగా చిత్రీకరణ జరుగుతోంది. దీనితో పాటు మారుతి దర్శకత్వంలో 'రాజాసాబ్' రూపొందుతోంది. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో రానున్న ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాల తర్వాత సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో 'స్పిరిట్'లో నటిస్తారు.






## రామ్‌చరణ్ మూవీ పేరు అదేనా ?

స్టార్ హీరో రామ్ చరణ్- బుచ్చిబాబు కాంబోలో ఓ ప్రాజెక్ట్ రానున్న సంగతి తెలిసిందే. దీనిపై అధికారిక ప్రకటన వచ్చి చాలా రోజులైంది. దీంతో అప్‌డేట్స్ కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్న ఈ చిత్రానికి సంబంధించిన వార్తను రామ్ చరణ్ అభిమానులు షేర్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి వివరాలు మార్చి 20న ప్రకటించనున్నారట. ఆరోజే పూజా కార్యక్రమాలతో దీన్ని ప్రారంభించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ మాస్ ఎంటర్‌టైనర్‌కు 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. గతంలో ఈ టైటిల్‌ను ఎన్టీఆర్ సినిమా కోసం బుచ్చిబాబు రిజిస్టర్ చేశారని.. ఇప్పుడు అదే పేరును రామ్ చరణ్ సినిమాకు పెడుతున్నట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇందులో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా కనిపించనుంది. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి ఇందులో విలన్‌గా కనిపించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం రామ్ చరణ్ 'గేమ్ ఛేంజర్'తో బిజీగా ఉన్నారు. శంకర్ దర్శకత్వంలో పొలిటికల్, యాక్షన్ నేపథ్యంలో సాగే పవర్‌ఫుల్ కథాంశంతో ఇది సిద్ధమవుతోంది. కియారా అద్వాణీ హీరోయిన్. దీని షూటింగ్ వైజాగ్‌లో జరుగుతోంది. ఇందులో అంజలి, శ్రీకాంత్, సునీల్, ఎస్.జె.సూర్య, సముద్రఖని, నవీన్ చంద్ర తదితరులు కీలకపాత్రలు పోషిస్తున్నారు.





## వెంకటేశ్ ఇంట పెళ్లి సందడి

టాలీవుడ్ హీరో వెంకటేశ్ ఇంట పెళ్లి సంబరాలు మొదలయ్యాయి. ఆయన రెండో కుమార్తె హయ వాహినికి విజయవాడకు చెందిన ఓ డాక్టర్ కుమారుడితో వివాహం జరగనున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో గురువారం మెహందీ వేడుకను ఘనంగా నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫొటోలను నమ్రతా శిరోద్కర్ షేర్ చేయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు. గతేడాది అక్టోబర్‌లో హయ వాహిని నిశ్చితార్థం జరిగిన సంగతి తెలిసిందే. ఆ వేడుకకు చిరంజీవి, మహేశ్ బాబు, రానా, నాగచైతన్య హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. ఇప్పుడు పెళ్లికి కూడా టాలీవుడ్ ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. రామానాయుడు స్టూడియో ఈ వివాహానికి వేదిక కానున్నట్లు సమాచారం. వెంకటేశ్, నీరజ దంపతులకు నలుగురు పిల్లలు. ఆశ్రిత, హయ వాహిని, భావనతో పాటు కుమారుడు అర్జున్ ఉన్నారు. పెద్ద కుమార్తె పెళ్లి 2019లో జరిగింది. ప్రస్తుతం ఆమె విదేశాల్లో ఉంటున్నారు.

Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com